# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 215 | శుక్రవారం 01-08 -2025 | పేజీలు : 12 | వెల-3




## ప్రో కబడ్డీకి వేదికగా విశాఖ

**పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో 28 మ్యాచ్‌లు**

**ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 11 వరకూ నిర్వహణ**

ప్రో కబడ్డీ లీగ్‌కు (పీకేఎల్) విశాఖ ఆతిథ్యమివ్వనున్నది. సీజన్-12 సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను పీకేఎల్ యాజమాన్యం గురువారం ప్రకటించారు. ఆగస్టు 29 నుంచి అక్టోబరు 23 వరకు జరగనున్న మెగా టోర్నీలో 108 మ్యాచ్‌లకు జైపూర్, చెన్నై, ఢిల్లీతోపాటు విశాఖలోని పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియాన్ని వేదికగా ఖరారు చేసింది. ఈ టోర్నీలో ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 11 వరకు జరగనున్న 28 మ్యాచ్‌లకు పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా నిలవనున్నది. 14 రోజులపాటు జరగనున్న ఈ మ్యాచ్‌లలో హెూమ్ టీమ్ తెలుగు టైటాన్స్‌తోపాటు బెంగాల్ వారియర్స్, బెంగళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హరియాణా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, పుణేరి పల్టన్, తమిళ్ తలైవాస్, యు ముంబా, యుపీ యోధా...మొత్తం 12 జట్లు తలపడనున్నాయి.

-మిగతా2లో





-మిగతా2లో

# రేపే అన్నదాత సుఖీభవ

- రైతుల ఖాతాల్లోకి రూ.184కోట్లు
- జిల్లాలో 2,74,301 మందికి లబ్ధి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలోని రైతులకు శనివారం రూ.184కోట్లు అందించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అధ్యక్షతన జరిగిన వీడియో కానారేన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. 'ఈ పథకం ద్వారా జిల్లాలో 2,74,301 మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది.



2లో

# వారికి పన్నీరు.. వీరికి కన్నీరు

**పెరిగిన ధరలు వ్యాపారులు, దళారులకే**

**రైతులు, వినియోగదారులకు నష్టమే**

**జిల్లాలో మార్కెట్ మాయాజాలం ఇదీ**

ఆషాడంలో కూరగాయల ధరలు కాస్త అటూఇటుగా ఉన్నా శ్రావణం రాకతో పైకి ఎగబాకుతున్నాయి. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న ప్రజలకు కూరగాయల ధరలు 'మూలిగేనక్కపై తాటిపండు' అన్న చందంగా మారాయి. ఈ పెరిగిన ధరల ప్రతిఫలం రైతులకు ఏమ్రాతం దక్కడం లేదు

# రుణాలు ఇవ్వండి!



**మహిళా సంఘాలకు బ్యాంకుల మొండిచేయి**

-మిగతా2లో

**క్రెడిట్ ప్లాన్‌కు గండి**

**గ్రూపు మొత్తానికి ఇస్తామంటూ మెలిక**

**అందరికీ సమానంగా ఇవ్వడానికి మొగ్గు**

**ఈ ఏడాది ప్రణాళిక మార్చిన ప్రభుత్వం**

**కావాలనుకున్న వారికే రుణం**

**సర్వే చేసిన అధికారులు**

**బ్యాంకులకు అందిన వివరాలు**

**అయినా రుణాలు ఇవ్వకుండా తాత్సారం**

# మండగిరికిటిడిపి ( బాద్ షా) ఎవరు?



**అధికారం కూటమీదే అయినా మండిగిరి కీ టీడీపీ ఇంచార్జ్ పోస్ట్ ఖాళీ**

**వర్గాలు ఉన్నందునే మండగిరికీ టిడిపి ఇన్చార్జ్ కరువు**

**ఆశావాహుల్లో పలువురు ముందంజ**

**ఇంచార్జ్ ఉంటే కూటమి ఐక్యతతో మరింత అభివృద్ధి**

**నియోజకవర్గం ఇంచార్జ్ ఆశీస్సులు మండగిరిలో ఎవరికి దక్కెను?**




**ఆదోని ప్రతినిధి, జులై 31,నంది న్యూస్ :** ఆదోని పట్టణానికి ఆమడ దూరంలో ఉన్న గ్రామపంచాయతీ మండగిరి. ఈ పంచాయతీలో దాదాపుగా 12,000 వేల మంది నివసిస్తున్నారు. దాదాపుగా 9000 వేల ఓట్లు మహిళలు, పురుషులు ఉన్నారని చెప్పవచ్చు. గతంలో పంచాయతీగా కొనసాగిన పలు దఫాలలో సర్పంచ్ ఎన్నికలు జరిగినప్పటికీ, గతంలో ఎన్నికలు జరగలేదు. కారణం పంచాయతీగా ఉన్న మండగిరి,అర్బన్ మున్సిపాలిటీ లోకి వెళ్తుందని అప్పట్లో ప్రచారం జరగా, కొంతమంది తమ పంచాయతీ తమకే కావాలని అప్పట్లో కోర్టుకు వెళ్లడం వల్ల ఇటు పంచాయతీ గాను అటు మునిసిపల్ వార్డు గాను ఎన్నికలు జరలేదు. ఆనాటి నుండి నేటి వరకు ఎన్నికలు జరగలేదు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. కూటమి ప్రభుత్వం మూడు పార్టీలుగా అధికారంలోకి వచ్చిందని చెప్పవచ్చు. టిడిపి,బిజెపి, జనసేన పార్టీల కలయికతో అధికారం చేపట్టింది. ఆనాటి నుండి ప్రస్తుతం వరకు వివిధ పార్టీలకు ఇన్చార్జిలను నియమించడం జరిగింది. టిడిపికి మాత్రం ఇంచార్జ్ లేకపోవడంతో అభివ ృద్ధి కుంటుపడిందని చెప్పవచ్చు. కూటమి నాయకుల సమిష్టి క ృషితో మండగిరి అభివ ృద్ధి మరింత జరుగుతుందని భావించిన ప్రజలు కూటమిలో కుమ్ములాటల వల్ల అది కాస్త గాడి తప్పిందని

# స్త్రీశక్తికి గ్రీన్ సిగ్నల్!



**మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం పేరు మార్పు**

**ఆగస్టు 15 నుంచి ప్రారంభం**

**ఏర్పాట్లలో అధికారులు**

# మోదీ నాయకత్వంలో ఆర్థిక వృద్ధి బలోపేతం

**ఎన్డీయేకు, ప్రధానికి జనసేన పూర్తి మద్దతిస్తుంది: పవన్**

భారత ఆర్థిక వ్యవస్థ గత 11 ఏళ్లుగా మరింత బలోపేతమైందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందిందని చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎంఎసఎంఈ, ఫార్మా, ఐటీతో పాటు వ్యవసాయ రంగాల్లో దేశం మంచి ప్రగతి సాధించిందన్నారు. ప్రపంచదేశాలకు భారత్ పోటీగా నిలిచిందని చెప్పారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా దేశ ప్రజలు, వ్యాపారాలు, రైతులతో పాటు జాతీయ ప్రయోజనాలు కాపాడటానికి ఎన్డీయే



# కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఉన్నాయా?..

**సింగపూర్ పర్యటన నుంచి తిరిగొచ్చిన ఏపీ మంత్రి నారా లోకేశ్**

**సచివాలయంలో ప్రెస్ మీట్**

**బనకచర్లకు అనుమతి ఉందా అని అడిగిన ఓ రిపోర్టర్**

**కాళేశ్వరం అనుమతి గురించి ప్రశ్నించిన లోకేశ్**

**తాము మిగులు జలాలనే ఉపయోగించుకుంటామని స్పష్టీకరణ**

**తెలంగాణ ప్రయోజనాలకు టీడీపీ ఎప్పుడూ అడ్డుపడదని ఉద్ఘాటన**

2లో



బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నాయకుల ఆరోపణలను ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. సింగపూర్ నుంచి తిరిగొచ్చిన ఆయన ఆ పర్యటన వివరాలను

# వారికి పన్నీరు.. వీరికి కన్నీరు

వినియోగదారులకూ దక్కడం లేదు. దళారులు, వ్యాపారులకు మాత్రం పంట పండుతోంది.

**కిలో పచ్చిమిర్చి వంద పైనే..** నాలుగైదు రోజుల వరకూ కిలో టమాటా ధర రూ.30-40 మధ్య ఉండేది. మంగళవారం నాటికి కిలో రూ.60కి చేరింది. వారం క్రితం పచ్చిమిర్చి కిలో రూ.80లోపు ఉండగా.. ఇప్పుడు సెంచరీ దాటింది. పావు కిలో తీసుకుంటే రూ.40 ఇవ్వాల్సిందే. అల్లం కిలో రూ.300 కాగా వెల్లుల్లి మాత్రం కిలో రూ.200 వద్ద స్థిరంగా ఉంది. కిలో ఉల్లిధర చిన్నవి రూ.40 కాగా.. కాస్త పెద్దవి రూ.50 పలుకుతున్నాయి. గతవారం వీటి ధరలు రూ.30 నుంచి రూ.40 ఉండేది. బల్లచిక్కుడు కాయలు కిలో రూ.80 కాగా పొడవు చిక్కుళ్లు కిలో రూ.60 పలుకుతోంది. బీరకాయలు కిలో రూ.80 కాగా, బెండ, దొండ కాయలు కిలో రూ.60 నుంచి రూ.70కి చేరాయి. రెండు అరటికాయలు రూ.25 కాగా నాటు అంగాకరకాయలు కిలో రూ.180 పలుకుతోంది. హైబ్రిడ్ అంగాకరకాయలు ధర కిలో రూ.120కిచేరింది. కేబేజీ బుట్ట కిలో రూ.60 కాగా, వంకాయలు, బెండకాయలు కిలో రూ.60 ఆపై అమ్ముడవుతున్నాయి. చిన్న ఆనపనకాయ ధర రూ.30 కాగా పచ్చిమిర్చి, అల్లం ధరలు కూడా అల్లాడిస్తున్నాయి. బీన్స్ కిలో రూ.120, బీట్‌రూట్ రూ.60, క్యారెట్ రూ.60, బంగాళా దుంపలు రూ.40, కాకరకాయలు రూ.50కి చేరాయి. వారం, పదిరోజుల వ్యవధిలోనే ధరలు అమాంతంగా పెరిగాయి. కూరగాయలు కొనేందుకు కొంతమంది వెనుకంజ వేస్తుండగా.. కిలో కొనేందుకు వెళ్లినవారు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారు. పండగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో మున్ముందు ధరలు ఇంకా పెరగవచ్చని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి, టమాటా దిగుమతి తగ్గిందని, ఇటీవల కురిసిన వర్షాలు, బంగాళాఖాతంలో అల్పపీడనంతో ధరలు భారీగా పెరిగాయని అంటున్నారు.

**అల్లాడిస్తున్న ఆకుకూరలు** ఎన్నో పోషక విలువలుండే ఆకుకూరల ధరలు కూడా సామాన్యుడికి అందుబాటులో లేవు. గతంలో నాలుగు కట్టల తోటకూర, గోంగూర రూ.20కి లభ్యం కాగా.. నేడు వాటి ధర రూ.30కి చేరింది. బచ్చలకూర, పాలకూర ధరలదీ ఇదే పరిస్థితి. గతంలో రూ.5కే దొరికే కొత్తిమీర కట్ట రూ.10 పలుకుతోంది. కరివేపాకు కట్ట సైతం రూ.10 పైనే. పదిరోజుల్లో భారీగా పెరిగాయి: ఆదిలక్ష్మి, గృహిణి, వస్త్రపురికాలనీ, రాజాం వారం, పదిరోజుల్లో కూరగాయలు, ఆకుకూరల ధరలు అమాంతంగా పెరిగాయి. తోపుడుబళ్లపై వీధుల్లోకి తెచ్చి అమ్మేవారి వద్ద గతంలో కాస్త తక్కువ ధరకే దొరికేవి. ప్రస్తుతం వారి వద్ద కొనాలన్నా భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రైతుబజార్‌లో బోర్డుపై కనిపిస్తున్న ధరలకుఆకుకూరలు, కూరగాయలు అమ్మడం లేదు. అధిక ధరలు తీసుకుంటున్నారు.

**ధరలు రైతులకు దక్కట్లే!** కూరగాయలు, ఆకుకూరలు సాగుచేసే రైతులకు లాభాలు లేకపోయినా దళారులు, చిరు వ్యాపారులు మాత్రం పంట పండుతోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు సరైన మార్కెట్ సదుపాయం లేకపోవడంతో వ్యాపారి అడిగిన ధరకు అమ్మేసి ఇంటిబాట పట్టాల్సి వస్తోంది. రూ.వేలు పోసి సాగుచేసిన పంటను కోసేందుకు తెల్లవారుజాము 2-3 గంటలకే పొలాల్లోకి వెళ్లి.. సూర్యోదయానికి ముందే మార్కెట్‌కు తెస్తున్న రైతుకు మాత్రం ఒక్కోసారి పెట్టుబడులు కూడా రావడం లేదు. రాజాం మార్కెట్‌కు నిత్యం 10 నుంచి 25 కిలోమీటరు పయనించి ఉదయం 5 గంటలకే రైతులు పంట ఉత్పత్తులు తీసుకుని వస్తుంటారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని బలిజిపేట మండలం గంగాడ, గళావిల్లి, విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం ఉత్తరావల్లి, సమీప గ్రామాల రైతులతో పాటు తెర్లాం మండలం ఉద్దవోలు, వెలగవలస, పెరుమాళి, రాజాం మండలం గెడ్డవలస, గార్రాజు చీపురుపల్లి, బొమ్మినాయుడు వలస, పెనుబాక, బొద్దాం, సోపేరుతో పాటు శ్రీకాకుళం జిల్లాలోని జి.సిగడాం మండలం వెలగాడ, జి.సిగడాం, జాడ, జగన్నాథవలస, దేవరపొదిలాం తదితర గ్రామాల రైతులు పంటను రాజాంకు తీసుకువస్తారు. ఇక్కడి మార్కెట్ కూరగాయలు, ఆకుకూరల అమ్మకానికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని ఆసరగా చేసుకుని దళారులు, కొందరు హోల్‌సేల్ వ్యాపారులు ఉదయం 5 నుంచే వేచిచూస్తుంటారు. సిండికేట్‌గా మారి తక్కువధరకే వాటిని కొనుగోలు చేస్తుంటారు. దీంతో పాతిక కిలోల వంకాయలను రూ.500 నుంచి రూ600కే అమ్మాల్సిన పరిస్థితి రైతులకు ఎదురవుతోంది. వాటిని తిరిగి కిలో రూ.40 నుంచి రూ.50 చొప్పున వ్యాపారులు వినియోగదారులకు అమ్ముతున్నారు. ధరలు పెరుగుతున్నా రైతాంగానికి ఒరిగేదేమీ కనిపించడం లేదు. కూరగాయల వ్యాపారం లాభసాటిగా ఉండడంతో దళారులు, హోల్‌సేల్ వ్యాపారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో వీరంతా సిండికేట్‌గా మారుతున్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో 25 కిలోల వంకాయలకు ఏడెనిమిది వందలు వస్తే, ఇప్పుడు ఐదారు వందలే వస్తున్నాయి. కూరగాయల రైతులకు రాజాం తప్ప దగ్గరలో అమ్ముకునేందుకు మార్కెట్ సదుపాయం లేదు. వ్యాపారులు అడిగిన ధరకు ఇవ్వకపోతే వాటిని ఇంటికి తీసుకువెళ్లాల్సి వస్తుండడంతో రైతులు నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తోంది. మరో అవకాశం లేదు: చేపేన రామినాయుడు, రైతు, వెలగవలస, తెర్లాం మండలం రెండెకరాల భూమిలో వంగ, బీర, చిక్కుళ్లు పండిస్తున్నాను. అప్పుడప్పుడు ఆకుకూరల సాగు కూడా చేస్తుంటాను. వాటిని అమ్మేందుకు రాజాం వెళ్తాను. రాజాం కన్నా బొబ్బిలి పట్టణం దూరం కావడంతో గత్యంతరం లేక ఈ ప్రాంతీయులంతా రాజాం మార్కెట్‌నే ఆశ్రయిస్తుంటాం. దీంతో దళారులు, హోల్‌సేల్ వ్యాపారులు ఆడిందేఆటగా సాగుతోంది. దీంతో వారు అడిగిన ధరకే అమ్మేసి వెళ్లాల్సి వస్తోంది.

# రుణాలు ఇవ్వండి!

స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న రుణ ప్రణాళికపై బ్యాంకులు మొండిచేయి చూపుతున్నాయి. రుణాల మంజూరులో అలసత్వం వహిస్తున్నాయి. ప్రభుత్వం కోరినవిధంగా రుణాలు ఇవ్వడానికి ససేమిరా అంటున్నాయి. గతంలో మాదిరిగానే సంఘం మొత్తానికి రుణం ఇవ్వడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఫలితంగా రుణాలు మంజూరు నత్తనడకగా సాగుతోంది. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు ఇప్పటి వరకు కేవలం రూ.144.85 కోట్లు రుణం మాత్రమే బ్యాం కులు మంజూరు చేశాయి. వాస్తవానికి జిల్లాలో సర్వే పూర్తిచేసిన స్వయం సహాయక సంఘాలకు రూ.978 కోట్లు అవసరం కానుందని ప్రభుత్వం గుర్తించింది. సంఘాల వివరాలను జిల్లా అధికారులు బ్యాంకులకు సమర్పించారు. అయినా రుణాల మంజూరులో తాత్సా రం చేస్తున్నాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది కొత్త తరహా లో రుణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఒక గ్రూపులో పది మంది సభ్యులుంటున్నారు. గ్రూపులో రుణం అవసరం లేని వారికి ఇవ్వడం లేదు. మరోవైపు రూ.20వేలు కావలన్న మహిళలు ఒక గ్రూపులో ఉంటున్నారు. అదే విధంగా రూ.2 లక్షలు మంజూరు చేయాలని కోరిన సభ్యులు అదే గ్రూపులో ఉండడం గమనార్హం. క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి అన్ని గ్రూపుల మహిళల రుణ అవసరాన్ని గుర్తించారు. ఈ ఏడాదికి రుణం వద్దనుకుంటే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయలేదు. కానీ సభ్యులంతా అదే గ్రూపులో ఉంటారు. ఈ విధానం పై మహిళలు ఆసక్తి చూపించారు. కానీ రుణాలు ఇవ్వ డానికి బ్యాంకులే మొండికేస్తున్నాయి. గతంలో మాదిరి గ్రూపు మొత్తానికి రుణం ఇచ్చామంటూ చెప్పుకొస్తు న్నాయి. అందరికీ సమానంగా రుణం పంచుకునేలా మంజూరు చేస్తామంటూ మెలిక పెడుతున్నాయి. అదే ఇప్పుడు రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది.

**లెక్కకు మిక్కిలి రుణం** ఎన్నికల ముందు జిల్లాలో బ్యాంకులు ఇష్టాను సారంగా రుణాలు మంజూరు చేశాయి. రూ.3 వేల కోట్లు వరకు మహిళలు రుణాలు పొందారు. వాటిని తీర్చడానికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దాంతో కొత్త రుణాల కోసం అంతగా ఆసక్తి చూపడం లేదు. చిరువ్యాపారాలు, చేతివృత్తులు, ఇతర వ్యాపకాలు పెట్టుకున్న మహిళలు ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడానికి అధిక మొత్తంలో రుణాలు తీసుకోవడానికి ముందుకొస్తున్నారు. లేదంటే తక్కువ మొత్తం రుణంతో సరిపెడుతున్నారు. ఫలితంగా

ఈ ఏడాది గుర్తించిన మేరకు రూ.978 కోట్లు మాత్రమే అవసరం కానుందని అంచనా వేశారు. జిల్లాలో 27,910 క్రియాశీల గ్రూపులున్నాయి. అందులో 26,471 గ్రూపులకు రుణాలు అవసరమని గుర్తించారు. బ్యాంకులకు వివరాలు సమర్పిస్తున్నారు. కానీ రుణాలు మంజూరులోనే బ్యాంకులు జాప్యం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి. జిల్లా కలెక్టర్ ఈ విషయమై బ్యాంకు అధికారులతో సమావేశమయ్యారు. రుణాలు ఇవ్వాల్సిందేనని ఆదేశించారు.

# మండగిరికి టిడిపి( బాధ్ షా) ఎవరు?

చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. కూటమిలో భాగమైన బిజెపి , జనసేన మండగిరి ఇంచార్లను నియమించడం జరిగింది కానీ టిడిపికి మాత్రం ఇన్చార్జి నియమించడంలో విఫలమైందని చెప్పవచ్చు. ఎందుకంటే మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇన్చార్జ్,మీనాక్షి నాయుడు వర్గం నాయకులు ఒక్కవైపు, మాజీ ఇంచార్జ్ గుడిసె కృష?మ్మ వర్గం నాయకులు మరో వైపు మండగిరికి టీడీపీ ఇంచార్జ్ కోసం పోటీ పడుతున్నారని చెప్పవచ్చు. ఇటు మీనాక్షి నాయుడు వర్గంలో మొదట్నుండి పార్టీని నమ్ముకుంటూ పార్టీకి సేవ చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వారిలో మొదటి వరుసలో టిడిపి సీనియర్ నాయకులు నాగన్న, మండగిరి గొర్రెల సొసైటీ అధ్యక్షుడు, జిల్లా గొర్రెల సంఘం డైరెక్టర్ అనిమి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, పరమేష్ లు ఉన్నారని చెప్పవచ్చు. అదేవిధంగా కృష?మ్మ వర్గంలో మాజీ ఎంపీపీ మురళి, కొంతమంది నాయకులు ఉన్నారు. మండగిరి టిడిపి ఇన్చార్జిగా ఏ వర్గం నుండి ఎవరు నియమిస్తారో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారని చెప్పవచ్చు. ఇక్కడ కూటమి ప్రభుత్వం ఏర్పడడం వల్ల ప్రజలు మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశించినప్పటికీ వారి ఆశలపై నీళ్లు చల్లారని తెలుస్తుంది. కూటమిలో మూడు పార్టీల ఇన్చార్జులు ఉండి సమిష్టి కృషి తో ముందుకు పోతే మండగిరి పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందన్న ప్రజల ఆశలు నీటిపాలైందని చెప్పవచ్చు. కూటమి అధికారంలో ఉన్న మండగిరి టిడిపి ఇన్చార్జ్ పోస్ట్ మాత్రం ఖాళీ ఉందని స్థానికంగా ఉన్న వివిధ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు . దీంతో మండగిరికి టిడిపి బాద్షా ఎవరా అని ప్రజలు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. కానీ మండగిరి టిడిపి ఇన్చార్జి కోసం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుతో ఇప్పటికే ఆయన వర్గం చర్చించడం కూడా జరిగిందని విశ్వాసనీయ సమాచారం. అదేవిధంగా గుడిసె కృష?మ్మ వర్గం కూడా అదే ప్రయత్నం చేస్తుంది అన్నట్లు కూడా సమాచారం. మీనాక్షి నాయుడు వర్గంలో ఉన్న అనిమిరెడ్డికి టిడిపి ఇన్చార్జిగా ప్రకటిస్తే పార్టీ మరింత ముందుకు సాగుతుందని కాలనీలోనే చాలామంది ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో వర్గం అయినటువంటి కృష?మ్మ వర్గంలో మాజీ ఎంపీపీ మురళి కూడా తనదైన శైలిలో ప్రజలకు దగ్గరవుతూ ఆయన ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన కూడా తనకు ఇంచార్జ్ కావాలని ఇప్పటికే కృష?మ్మ వద్ద పట్టుపట్టినట్లు సమాచారం. వీరిద్దరిలో మండగిరి టిడిపి ఇన్చార్జిగా ఎవరిని నియమిస్తారో ఆదోని టీడీపీ ఇంచార్జ్ మనసులో ఎవరున్నారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి ఉండాల్సిన సమయం ఉంది. ఇక్కడ ఇన్చార్జ్ నియమించిన తర్వాత పూర్తిస్థాయిలో కూటమి నాయకులంతా కలిసి వార్డుల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని మరికొందరు భావిస్తున్నారు. ఇప్పటికే మండగిరిలో నివాసముంటున్న జనాభాలో దాదాపు 30 శాతానికి పైగా కురువ సామాజిక వర్గానికి చెందిన వారే ఉండడం, మండగిరి టిడిపి ఇంచార్జ్ కోసం ఇప్పటికే రెండు వర్గాల నుండి కూడా కురువ కులానికే చెందిన వారు కావడం విశేషం. ఇటు మురళి అటు అనిమి రెడ్డి మండగిరి టిడిపి ఇన్చార్జ్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

ఇన్చార్జ్ మదిలో ఎవరు ఉన్నారా అని ప్రశ్న కీ మాత్రం ప్రశ్నగానే మిగిలిందని చెప్పవచ్చు. కానీ వీటన్నిటికీ ఊహకందని పరిణామాలలో భాగంగా ఇప్పటికే రెండు వర్గాలను చెప్తున్న మీనాక్షి నాయుడు, గుడిసె కృష?మ్మ లు ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కలిసిమెలిసి విజయవంతంగా నడుపుతున్నారు. అయితే వీరిద్దరూ మదిలో ఎవరున్నారో చెప్పలేం. కానీ ఇన్చార్జిగా అనిమిరెడ్డిని నియమిస్తే పార్టీతో పాటు పంచాయతీ కూడా అభివృద్ధి చెందుతుందని అనిమిరెడ్డి వర్గాలు చెప్తున్నారు. ఇటు మురళి ని కూడా ఇన్చార్జిగా నియమిస్తే ఆయన కూడా పార్టీతో పాటు పంచాయతీ అభివృద్ధికి సేవలందించడమే కాకుండా, గతంలో మాదిరిగానే ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో సేవకు మమేకమవుతారని చెప్పవచ్చు. మండగిరి బాద్షా ఎవరు అనేది కావాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఉన్నాయా?..

ఇవాళ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము ఎప్పుడూ అడ్డుపడలేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్ళే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మిగులు జలాలను రాయలసీమకు తరలిస్తే తెలంగాణకు ఇబ్బంది ఎందుకని నిలదీశారు. నీళ్లు లేనప్పుడు ఒక ఏడాది ప్రాజెక్టును ఖాళీగా ఉంటే ఏమవుతుంది? నీళ్లు అందుబాటులో ఉన్నప్పుడే లిఫ్ట్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ ను ఓ మీడియా ప్రతినిధి బనకచర్లకు అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. అందుకు లోకేశ్ స్పందిస్తూ, రెగ్యులేటరీ కమిటీ అనుమతి లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా నిర్మించారని ప్రశ్నించారు.

కొందరు రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో పెట్టుబడులను తాము ఎప్పుడైనా అడ్డుకున్నామా అని ప్రశ్నించారు. తెలుగువారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారు నెం.1గా ఉండాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. తెలుగువారి సంక్షేమం కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని గుర్తు చేశారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని హితవు పలికారు. బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భూభాగంపైనే ప్రతిపాదించబడిందని, 'అక్కడొక రూల్, ఇక్కడొక రూలా? తెలంగాణకు ఒక నీతి... ఆంధ్రకు మరో నీతా?' అని లోకేశ్ ప్రశ్నించారు. తామేమీ కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెట్టి తెలంగాణ నీళ్లను తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై పూర్తిస్థాయి చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. నదుల అనుసంధానం అత్యవసరమని లోకేశ్ ఉద్ఘాటించారు. గోదావరి దేవుడిచ్చిన వరమని, కృషా? వరద నీరు తరలించి 80 శాతం రిజర్వాయర్లను నింపామని తెలిపారు. లైనింగ్ చేసి రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లడం తమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

# ప్రో కబడ్డీకి వేదికగా విశాఖ

**దాదాపు ఏడేళ్ల తర్వాత** 2014లో ఇండియన్ ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ తొలి సీజన్ టోర్నీ విశాఖ నుంచే ప్రారంభం కావడం విశేషం. తెలుగు టైటాన్స్ హోమ్ టీమ్‌గా ఆగస్టు 16 నుంచి 19 వరకూ జరిగిన ఏడు మ్యాచ్‌లకు పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికైంది. ఆ తర్వాత పీకేఎల్ సీజన్-3 టోర్నీకి సంబంధించి 2016లో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2 వరకూమరో ఏడు మ్యాచ్‌లు జరిగాయి. చివరిగా పీకేఎల్ సీజన్-6కు సంబంధించి 2018లో డిసెంబరు 7 నుంచి 13 వరకూ జరిగిన 11 మ్యాచ్‌లకు పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా నిలిచింది. ఆ తర్వాత జరిగిన సీజన్లకు తెలుగు టైటాన్స్ యాజమాన్యం హోమ్ గ్రౌండ్‌గా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియాన్ని వేదిక చేసుకున్నది. దాదాపు ఏడేళ్ల తర్వాత ఈ ఏడాది ఆగస్టు 29 నుంచి జరగనున్న పీకేఎల్ సీజన్-12 టోర్నీకి విశాఖ ఆతిథ్యమివ్వనుంది.

# రేపే అన్నదాత సుఖీభవ

రాష్ట్ర వాటా కింద రూ.138కోట్లు, కేంద్ర పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.46కోట్లు మంజూరు అవుతాయి. శనివారం ప్రతీ గ్రామంలో సభ నిర్వహించి, అర్హులైన రైతులకు.. అన్నదాత సుఖీభవ పథకం అందించాలి. ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేల ఆర్థిక సహాయం అందుతుంది. కేంద్రం ద్వారా రూ.6వేలు, రాష్ట్రం ద్వారా రూ.14వేలు మూడు విడతలుగా అందిస్తాం. తొలి విడతగా శనివారం రూ.7వేలు విడుదల చేస్తాం. రైతులు తమ అర్హతను 'అన్నదాత సుఖీభవ' పోర్టల్ లేదా 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తెలుసుకోవాలి. ఏఎఫ్‌సీ లింక్, ఆధార్-బ్యాంకు ఖాతాల అనుసంధానం వంటివి కూడా పూర్తి చేసుకోవాలి.' అని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కానారేన్స్‌లో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ కుమార్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు, వ్యవసాయాధికారి కోరాడ త్రినాథస్వామి, ఉద్యానవన అదికారి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో ఆర్థిక వృద్ధి బలోపేతం

ప్రభుత్వం స్థిరంగా వ్యవహరించిందన్నారు. ఇండో-యూఎస్ వాణిజ్య చర్యల సందరరేలో కూడా దేశ ఆర్థిక ప్రాధాన్యతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం దృఢంగా నిలిచిందన్నారు. దేశ సుదీర్ఘ ప్రయోజనాల కోసం ఇలాంటి కీలకమైన సమయంలో, ప్రతి పౌరుడు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం చాలా ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తు కొంత మంది ప్రతిపక్ష నాయకులు భారత ఆర్థిక వ్యవస్థపై నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేశారని, ఇవి దేశ ఖ్యాతిని దెబ్బతీసే విధంగా, అమెరికా ప్రయోజనాలకు ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. భారతదేశ గౌరవాన్ని ఫణంగా పెట్టి, రాజకీయలాభం కోసం ఇటువంటి ప్రకటనలు చేయడం బాధ్యతారహితమన్నారు. ఇది నూతన భారతం అని, ఇకపై తలవంచుకునే దేశం కాదని, దేశ ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. దేశ ఆర్థిక పురోగతిలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలను పెంచుకోవడంతో పాటు ఒక దేశంపై అతిగా ఆధారపడటాన్ని తగ్గించిందన్నారు. దేశం ఆర్థిక బలోపేతం కావడానికి, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ఎన్డీయే ప్రభుత్వానికి, ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ తరపున తాను పూర్తి మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు.

# స్త్రీశక్తికి గ్రీన్ సిగ్నల్!

ఆర్టీసీ బస్సులో మహిళల ఉచిత ప్రయాణ పథకానికి ప్రభుత్వం స్త్రీశక్తి పేరును తాజాగా ఖరారు చేసింది. ఈ నెల 15 నుంచే అమలు చేసే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. అధికారులంతా ఏర్పాట్లలో తలమునకలయ్యారు. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ మేరకు పథకాన్ని పట్టాలెక్కించేందుకు పంద్రాగస్టును ముహూర్తంగా నిర?యించారు. ఇప్పటికే కొత్త బస్సుల విషయంపై అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కొత్త బస్సులు వచ్చేవరకూ పాత బస్సులతోనే పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**మహిళలకు పెద్దపీట..** మహిళలకు పెద్దపీట వేస్తూ ఎన్నికల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని రూపొందించారు. సూపర్ సిక్స్ హామీల్లో చేర్చారు. ఇప్పుడు ఆచరణకు దిగుతున్నారు. ప్రభుత్వం పథకానికి స్త్రీశక్తిగా నామకరణం చేసింది. మరోవైపు జీరో ఫెయిర్ టిక్కెట్ ముద్రణకు సైతం ఏర్పాట్లు పూర్తయ్యాయని సమాచారం. ఆ టిక్కెట్‌పై స్త్రీశక్తి పేరు ఉంటుంది. అదే సమయంలో ఏ డిపోకు చెందిన బస్సు.. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం వంటివి ఉంటాయి. ప్రభుత్వ రాయితీ విషయం అందులో ఉంటుంది. ఉదాహరణకు విజయనగరం నుంచి రాజాం వెళ్లేందుకు రూ.120 టిక్కెట్ ధర ఉందనుకుంటే జీరో ఫెయిర్‌గా చూపుతూ ప్రభుత్వ రాయితీ కింద రూ.120లు చూపుతారన్న మాట. తద్వారా ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఎంత భరిస్తున్నదీ మహిళలకు తెలియజేయనుంది. పథకం పేరు విషయంలో పూర్తిగా స్పష్టత వచ్చింది.

# ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి

## కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నీ వినతి

ఎమ్మిగనూరు నంది పత్రిక జూలై 31 కర్నూలు నుంచి ఎమ్మిగనూరుకు ఉన్న రహదారిని జాతీయ రహదారి స్థాయికి మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి వ్యవసాయానికి కీలకంగా ఉండడంతో పాటు, మంత్రాలయం, ఆదోని వంటి ప్రధాన కేంద్రాలను కలుపుతుంది. ప్రస్తుతం ఈ రహదారి దుర్గతిలో ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఆటంకంగా మారింది. అత్యవసర వైద్యసేవలందకుండా ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలియజేశారు. ఈ రహదారి జాతీయ రహదారి స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం వల్ల ప్రాంతీయ అనుసంధానత మెరుగవుతుంది, వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర వాణిజ్య సరుకుల రవాణా సులభతరం అవుతుందన్నారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు త్వరగా అందించేందుకు వీలవుతుంది. దీనివల్ల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేశారు. దానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే ఈ రహదారిని నిర్మించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు కర్నూలు ఎంపీ నాగరాజు మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు

# శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద

కృష్ణా బేసిన్‌లోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి 3.17 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా.. 3.18 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం 885 అడుగులు (215.80 టీఎంసీలు) కాగా.. ప్రస్తుతం 882.70 అడుగుల (202.96టీఎంసీల) మేర నీరు ఉంది. కృషా? బేసిన్‌లో ఆల్మట్టి నుంచి పులిచింతల దాకా ప్రాజెక్టులన్నీ నిండుకుండల్లా మారాయి. ఆల్మట్టి ప్రాజెక్టుకు 1.52లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా... ఔట్‌ఫ్లో 1.40లక్షల క్యూసెక్కులుగా ఉంది. నారాయణపూర్ ప్రాజెక్టుకు 1.35లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంటే... ఔట్‌ఫ్లో 1.08లక్షల క్యూసెక్కులుగా రికార్డయింది. జూరాలకు 2.01లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా...జలవిద్యుదుత్పత్తి, గేట్లు ఎత్తడం ద్వారా 2.08 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలిపెడుతున్నారు. తుంగభద్రకు 40వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా... 32వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 2.82లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 2.43లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. పులిచింతలకు 2.14 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా... 2.04లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590అడుగులు (312.04 టీఎంసీలు)కాగా, ప్రస్తుతం 585.10 అడుగులు(297.7టీఎంసీల) మేర నీరు ఉంది. మరికొన్ని



రోజులపాటు వరద కొనసాగే అవకాశం ఉంద ని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు గోదావరి బేసిన్‌లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 55 వేల క్యూసెక్కుల వరద చేరుతోంది. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 90.31 టీఎంసీలు కాగా... ప్రస్తుతం 37.63 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి :జిల్లా కలెక్టర్





## భూపాలపల్లి మండలంలో విస్తృత పర్యటన

**భూపాలపల్లి జూలై 31 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈసందరరేగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు .డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్,ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు,పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి జూలై 31 పల్లె వెలుగు ప్రతినిధి** : శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని గురువారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి క ృషా?రావు తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన గోపురం వద్ద దేవస్థాన అధికారులు, పండితులు, ఇతర సిబ్బంది వేద మంత్రోచ్చరణల మధ్య స్వాగతం పలికారు.అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మల్లికార్జున స్వామి, భ్రమరాంభ అమ్మవారిని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదని ఎమ్మెల్యే ఈ సందరరేగా అన్నారు.అనంతరం శ్రీశైలం డ్యాంలో మంత్రి జూపల్లి క ృషా?రావు తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బోటు ప్రయాణం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యాటక అభివ ృద్ధిపై మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. పర్యాటక అవకాశాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, భద్రత, మరియు పర్యాటక ప్రదేశాల అభివ ృద్ధి తదితర విషయాలను ఎమ్మెల్యే మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు శ్రీశైలం లో ఆల్ ఇండియా వెలమ సంక్షేమ భవన్ ను మంత్రితో కలిసి ప్రారంభించి, అక్కడ జరిగిన సభలో పాల్గొన్నారు.



# అందుబాటులో యూరియా




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 31 :** బండి ఆత్మకూరు మండలంలోని రైతులకు యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ గురువారం సాయంత్రం తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో 110 టన్నుల యూరియా 34 టన్నుల డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా కొరకు రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని యూరియా కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రం వద్ద సంప్రదించి తీసుకోవాలని అన్నారు. మండలంలో యూరియా కొరత లేదని వచ్చే వారంలో కోరమండల్ జి ఎన్ ఎఫ్ సి యూరియా వ్యాగన్లు జిల్లాకి వస్తున్నాయని తెలిపారు. ఎవరైనా మధ్యవర్తులు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల రైతులు నానో యూరియా మరియు నానో డీఏపీ కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి నాట్లు వేసేటప్పుడు కొసలు తుంచి సుడోమోనాస్ జీవన ఎరువులతో నార శుద్ధి చేసుకుని నాటుకోవాలని తద్వారా ఆకుముడుత గుడ్ల సముదాయాన్ని అరికట్టవచ్చునని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు.

# హజ్ యాత్ర -2026 కు దరఖాస్తు గడువు పెంపు

### -ఆగస్టు 7 వ తేదీ వరకు ఆన్ లైన్ దరఖాస్తు పొడిగింపు

### -ఏపీ మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి . జూలై 31 . పల్లె వెలుగు :** హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2026 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ఆగస్టు 7 వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట జులై 31వ తేదీ వరకు గడువు నిర?యించిందన్నారు.హజ్ కు వెళ్లాలనుకొని గడువులోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను పూరించని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులంతా ఆగష్టు 7వ తేదీ వరకు గడువు పెంపు సౌలభ్యంతో విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా ఇప్పటికే హజ్ -2026 కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులందరూ కూడా ఎంబార్కేషన్ కేంద్రాల ప్రాధాన్యతలో మార్పు చేసుకుని విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసే రూ. లక్ష ఆర్థిక సాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా విజయవాడ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి హజ్ యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఇకపైన గడువు పొడిగింపు ఉండదని, అందువల్ల హజ్ 2026 చేయదలచుకున్నవారు త్వరపడాలని మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన రుద్రవరం ఆదర్శ పాఠశాల

### ఆణిముత్యాలు.... ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు.





**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలకి ఒంగోలు ఐఐఐటీలో ప్రవేశం లభించింది. గతం లో సాయి తేజ యాదవ్ కలిపి మొత్తం ముగ్గరు కి 2024-25 విద్యా సంవత్సరానికి సీట్లు వచ్చాయి అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు చాలా పోటీ ఉన్నప్పటికీ తమ విద్యార్థులు ప్రతిభతో నిలబడ్డారని చెప్పారు.రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు అయిన లలిత ప్రియా, హరిత,సాయి తేజ యాదవ్ ట్రిపుల్ ఐటీ లలో సీట్లు సాధించారు అని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీలలో రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (%=+ఖఖు%) వారు తెలిపినట్లు తెలుస్తోంది. రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇతర రంగాలలో కూడా విజయాలు సాధిస్తున్నారన్నారు.

# సూర్య ఘర్ పై అవగాహన సదస్సు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 31:** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై మండల అధికార బ ృందం గ్రామాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ఉన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో గురువారం సాయంత్రం అధికార యంత్రాంగం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి సూర్య ఘర్ యోజన పథకం గురించి ప్రజలకు వివరించారు. సూర్యఘర్ పథకం ఏర్పాటు చేసుకోవడం వల్ల విద్యుత్ ఆదా అవుతుందని విద్యుత్ బిల్లులు కూడా తక్కువగా వస్తాయని ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి సూర్యఘా ర్ యోజన ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం రాయితీలను కల్పిస్తూ ఉందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పండి ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తాసిల్దార్ పద్మావతమ్మ ఇన్చార్జి ఎంపీడీవో రామక ృష? వేణి ట్రాన్స్కో ఏఈ కంబగిరి తో పాటు బ్యాంకు మేనేజర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంత జూటూరులో అవగాహన సదస్సు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 31 :** మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై జగన్మోహన్ అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి విద్యార్థులకు ఎస్ఐ వివరించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరిగే నష్టాలతో పాటు, ర్యాగింగ్ చేయడం వల్ల ఏర్పడే అవరోధాల గురించి విద్యార్థులకు ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు పాఠశాలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం



**నంద్యాల ప్రతినిధి. జూలై 31 . పల్లె వెలుగు :** నంద్యాల మండలం చాపిరేవుల ప్రభుత్వ పాఠశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు నంద్యాల తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ గంగయ్య యాదవ్ మరియు ఈగల్ సిబ్బంది నిర్వహించారు.ఈగల్ టీం ఐజి అకే.రవిక ృష? ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు వారి సూచనలతో నంద్యాల జిల్లాలోని నంద్యాల మండలం , చాపిరేవుల ప్రభుత్వ పాఠశాలలో మాదక ద్రవ్యాల అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఐ గంగయ్య యాదవ్ మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల వాడకంనుంచి దూరంగా ఉండాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, సిగరెట్లు త్రాగడం, మందు త్రాగడం, ఫ్యాషన్ గా ఫీల్ అవుతారు అది నాశనానికి తొలిమెట్టు అది చివరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస అయి, జీవితం నాశనం అవుతుంది. వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులకు సూచించడం జరిగినది మరియు ప్రతి స్కూల్ లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని వారు తమ స్కూల్ లో మరియు చుట్టూ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , వాట్సప్ నెంబర్ 8977781972 కు సమాచారం ఇవ్వాలని అలా ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల తాలూకా ఎస్ఐ గంగయ్య యాదవ్ , ఈగల్ టీం సిబ్బంది ప్రసాద్ మనోహర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు 21 వ వార్డు సచివాలయం బెన్నీ కాంప్లెక్స్ లో అంటువ్యాధులు ప్రబల కుండ తమ విధులలో నిమగ్నమైన శానిటరీ విభాగం.



**నంద్యాల ప్రతినిధి:: జులై 31 (పల్లె వెలుగు)** స్థానిక నంద్యాల పట్టణంలోని కలెక్టర్ వారి కార్యాలయం పరిధిలోని 21వ వార్డు బెన్నీ కాంప్లెక్స్ నందు కొత్త మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న ఆదేశాల మేరకు వర్షా ప్రభావం వల్ల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తగా డెంగు, మలేరియా లాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా వార్డులో ఉదయం 5 గంటల నుండి మురుగు కాలువలు పేరుకుపోయిన చెత్త వార్డులో పేరుకుపోయిన చెత్త ను మినీ జెసిబి సహాయంతో తొలగించి దోమల నివారణకు దోమల నివారణకు స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ విభాగం సానిటరీ ఇన్స్పెక్టర్ జె. లక్ష్మీనారాయణ, వార్డు శానిటేషన్ సెక్రటరీ డి శ్రీనివాసులు. మేస్త్రి భాస్కర్ రెడ్డి చెరుకు జయప్రకాష్ శానిటరీ సిబ్బందిపాల్గొన్నారు.





# ఘనంగా ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం




**నంద్యాల ప్రతినిధి. జూలై 31 . (పల్లె వెలుగు)** నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు గురువారం ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. శ్రీనివాసరావు ఏం. డి, డిపార్ట్మెంట్ ఆఫ్ క్లినికల్ మైక్రోబయాలజీ (గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నంద్యాల), డాక్టర్ శాంతి మరియు కళాశాల డైరెక్టర్ జి .హేమంత్ రెడ్డి , ప్రోగ్రామ్ నిర్వహణ కర్త ఇంతియాజ్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులలో హెపటైటిస్ మీద అవగాహన కలిగించడానికి నిర్వహించారు. డాక్టర్ కె. శ్రీనివాస రావు హెపటైటిస్ మీద విద్యార్థులకు అవగాహన కలిగించారు. ముఖ్యఅతిథి డాక్టర్ కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ హెపటైటిస్ మీద మీకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం,మీలో అవగాహన కల్పిస్తే మీ నుండి మీ కుటుంబం మరియు ఎందరో హెపటైటిస్ బారిన పడకుండా మనం కాపాడిన వాళ్ళం అవుతాం, హెపటైటిస్ బారిన పడడానికి సరైన అవగాహన లేకపోవడమే కారణం. హెపటైటిస్ లో హెపటైటిస్ బి మరియు సి అని ఉంటాయి,ఇవి రక్తపరీక్ష నిర్వహించినప్పుడు పాజిటివ్ లేదా నెగెటివ్ అనేది తెలుస్తుంది. ఇది ముందే రాకుండా అరికట్టడానికి వాక్సిన్ తీసుకోవచ్చు, మేము మా టీమ్ వారు అందరూ కలిసి వీటికి ట్రీట్మెంట్ అందజేస్తాం అలాగే మేం ఏ సమయంలో అయిన అందుబాటులో ఉంటాము,గత సంవత్సరం 2024 నంద్యాలలో హెచ్బీవి ~1.90%,హెచ్సివి~0.17% గా నమోదు అయ్యాయి, మన రాష్ట్రంలో కంటే మన జిల్లాలోనే ఎక్కువగా నమోదయ్యాయి దీనికి ముఖ్య కారణం ప్రజలలో అవగాహన లేకపోవడమే, ఒకవేళ అవగాహన ఉండి పరీక్ష చేయించుకున్న వాళ్లు పాజిటివ్ వస్తే కంగారు పడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు, పాజిటివ్ వస్తే ఎక్కువగా కంగారు పడాల్సిన అవసరం లేదు దానికి ట్రీట్మెంట్ తీసుకుంటే సరిపోతుంది, ఒకవేళ నెగిటివ్ వస్తే భవిష్యత్తులో రాకుండా ఉండడానికి వ్యాక్సిన్ తీసుకోవాలి. హెపటైటిస్ మీద పరీక్షలు నిర్వహించడానికి మా దగ్గర అన్ని సదుపాయాలు ఉన్నాయి, మేము ప్రతి ఒక్కరికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నాము, మేము ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి మాకు నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం సదుపాయాలు ,సహకారం అందిస్తుంది. మన దేశం మొత్తం మీద 38,762 మంది లివర్ క్యాన్సర్ హెబటైటిస్ బారిన బడి కేవలం 750 మంది మాత్రమే కోలూకున్నారు, ఇందుకు వారందరికీ సరైన అవగాహన లేకపోవడం ముఖ్య కారణం ఇలా అందరూ చనిపోకుండా వారిలో సరైన అవగాహన కల్పించడానికె మా ఈ చిన్న ప్రయత్నం ఈ విధంగా డాక్టర్ కె. శ్రీనివాస రావు కళాశాల విద్యార్థులకు ఎంతో చక్కగా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ హెపటైటిస్ మీద వారికి ఉన్న సందేహాలు డాక్టర్ కె. శ్రీనివాస రావు ని అడిగారు,వారు విద్యార్థులలో సరైన అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా డాక్టర్ కె. శ్రీనివాస రావు మా విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ఇక్కడికి వచ్చినందుకు వారికి హ ృదయపూర్వకంగా ధన్యవాదాలు, అలాగే ఈ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం మీలో అవగాహన కల్పించడమే, ఒక విద్యార్థి అవగాహనతో ఉంటే వారి కుటుంబం అలాగే వారి చుట్టూ ఉన్న వారు అందరూ అవగాహనతో ఉండి ఈ హెపటైటిస్ బారిన పడకుండా ఉంటారని వీటి గురించి అందరికీ తెలియజేసి ఈ హెపటైటిస్ కి వ్యాక్సిన్ తీసుకొని జాగ్రత్తగా ఉండాలి అని తెలియజేశారు.



## స్పెషల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయండి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31** రాష్ట్ర ప్రభుత్వం 15-04-2025 విడుదల చేసిన జీవో నెంబర్ 13 ప్రకారం ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 2,260 పోస్టులకు తక్షణమే సిలబస్ ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో దాదాపు 86,000 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలు తరబడిన స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు చదివి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు స్పెషల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి వారి శక్తి, సామర్థ్యాలను సమాజం కోసం వినియోగించుకోవాలని కోరారు. స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయ పోస్టులు స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ అన్ని పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నోటిఫికేషన్ నిరుద్యోగులను ద ృష్టిలో పెట్టుకుని ఉండాలని కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జులై 15, 2025 లోపు స్పెషల్ ఎడ్యుకేషన్ %ణూజ% నోటిఫికేషన్ ఇవ్వాలని చెప్పిందని గుర్తు చేశారు, గత 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న స్పెషల్ బీఈడి మరియు డిఈడి చేసిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్. నిజాం ముద్దిన్, శివ, బసవ, మహేష్, అభ్యర్థులు దివ్య, రాజు కుమార్, సందిప్, సత్యనారాయణ, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం కల్పించాలని వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగ సంఘం నాయకులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31** అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమంలో ఎమ్మిగనూరు బీసీ, ఎస్సీ హాస్టల్స్‌లో తీవ్ర సమస్యలు విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బాలరాం యాదవ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం బాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు, విద్యార్థి విభాగం నాయకులు ఎమ్మిగనూరు పట్టణంలోని బీసీ మరియు ఎస్సీ హాస్టల్స్‌ను సందర్శించారు. హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న దుఃరేమైన పరిస్థితులపై స్వయంగా పరిశీలన జరిపారు. పార్టీ పట్ల, విద్యార్థుల పట్ల ఉన్న బాధ్యతతో హాస్టల్స్‌ను సందర్శించిన ఈ బ ృందం, అక్కడి విద్యార్థుల వాస్తవ జీవితాన్ని తెలుసుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బాలరాం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పి. ఉస్సేన్, గొనెగండ్ల మండల నాయకులు సీను, నందవరం మండల నాయకులు విజయ్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు సభ్యులు జశ్వంత్ పాల్గొన్నారు. నాయకుల బ ృందం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. హాస్టల్స్‌లో పరిస్థితి అత్యంత దురద ృష్టకరం. 230 మంది విద్యార్థులకు గాను కేవలం ఇద్దరు వర్కర్లు మాత్రమే విధుల్లో ఉన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం ఆరుగురు వర్కర్లు ఉండాల్సి ఉంటుంది. ఈ లోపం కారణంగా హాస్టల్ నిర్వహణ పూర్తిగా జారిపోయినట్టైంది. మరుగుదొడ్లకు డోర్లు లేకుండా ఉండటం, వాటిలో చెత్తచెదారం పేరుకుపోవడం, రోజువారీ శుభ్రత నిర్వహణ లేకపోవడం విద్యార్థులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. హాస్టల్‌లోని ఫ్యాన్లు పనిచేయకపోవడం, విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వంటగదిలో వాడే కూరగాయలు టమోటాలు, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు మొదలైనవి పూర్తిగా కుళ్లిపోయి ఉన్నాయి. వంట గదిలో దుర్వాసన కమ్ముకోవడం, మురికినీరు నిల్వ ఉండడం వంటి దుర్దశ విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమ చేయాల్సిన “తల్లికి వందనం” పథకం ద్వారా దాదాపు 40 మంది తల్లులకు ఇప్పటివరకు నగదు జమ కాలేదు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. అలాగే, విద్యార్థులకు త్రాగునీటి సరఫరా సక్రమంగా లేదు. త్రాగునీరు, శుభ్రత కోసం వాడే నీరు రెండూ ఒకటే కావడం, ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోంది. విద్యార్థులకు ఇప్పటివరకు దుప్పట్లు అందలేదు. గత సంవత్సరం ప్రభుత్వం మారిన తర్వాత నుండి వసతి దీవన, కాస్మెటిక్ చార్జీలు, మెస్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా అందలేదు. విద్యార్థులు చెప్పినదానిప్రకారం, గతంలో వైయస్ జగన్ హయాంలో ఇవన్నీ సమయానికి అందేవని, ఇప్పుడు మాత్రం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు వాపోతున్నారు. ఇటీవల పంపిన స్కూల్ బ్యాగులు నాణ్యత లోపంతో రెండు నెలలకే చినిగిపోయాయి. విద్యార్థులు ఈ బ్యాగులను వాడలేని స్థితికి చేరుకున్నారు. అలాగే, ఎస్సీ హాస్టల్లో కూడా మెనూ పాటించకపోవడం, వార్డెన్‌లు అసలు ఆ పాఠాలను పట్టించుకోకపోవడం వంటి విషయాలు విద్యార్థుల్లో తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయి. రోజువారీ శుభ్రత, శుభ్రత



నిర్వహణ వంటి అంశాల్లో కూడా పూర్తిగా విఫలమయ్యారు. ఇతర సమస్యలతో పాటు స్నానాల గదుల లేమి ఒక పెద్ద సమస్యగా ఉంది. విద్యార్థులు స్నానానికి బయట బహిరంగ ప్రదేశాల్లోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇది విద్యార్థుల గౌరవాన్ని కించపరిచే అంశం. ప్రభుత్వం విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో కూడా పూర్తిగా విఫలమైందని ఈ సందర్శన ద్వారా స్పష్టమైంది. విద్యార్థి విభాగ నాయకులు ఈ సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం సాధించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం క ృషి చేస్తుందని, ఈ విధమైన నిర్లక్ష్య పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా తాకట్టు పెట్టిందని, వైయస్ జగన్ పాలన లో అందిన సౌకర్యాలు ఇప్పుడు కనుమరుగైపోయాయన్నది అందరికీ స్పష్టమవుతోందన్నారు.



## హజ్ యాత్రకు పొడిగించిన గడువును యాత్రికులు సద్వినియోగం చేసుకోండి..

**రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్**

**ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంపు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివ ృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో క ృషి చేస్తుందని తెలిపారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా దయాసాగర్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31** ఎమ్మిగనూరు పట్టణంలో 21 వార్డు కౌన్సిలర్ దయాసాగరకు కీలక పదవి అప్పగించారు ఆయనను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 10 సంవత్సరాలుగా కౌన్సిలర్ గా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి క ృషి చేశారని పార్టీ గుర్తించి ఆయనకు జిల్లా కార్యదర్శిగా అవకాశం అప్పగించారు

## గాయపడ్డ వ్యక్తిని వైద్యశాలకు తరలించిమానవత్వం చాటుకున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



**దొర్నిపాడు జూలై 31 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామ గ్రామ శివారులో రోడ్డు ప్రక్కనప్రమాద వశాత్తు గాయాలు తో పడిఉన్న పడకండ్ల గ్రామ నివాసి ఓబులేసునుఅటుగ కాన్వయి తో వెళుతున్న రోడ్ భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్ధన్ రెడ్డి. చూసి చలించి కాన్వా య్ ను అపి. వెంటనే క్షత్ర గాత్రున్ని వైద్యశాలకు తరలించి. మంత్రి మానవత్వాన్ని చాటుకున్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేసిన పని పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూమంత్రి నిఅభినందించారు మానవసేవయే మాధవసేవకు నిలువెత్తునిదర్శనం బీసీ జనార్ధన్ రెడ్డి అని దొర్నిపాడు గ్రామ ప్రజలు కొనియాడారు

# మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు”





## కూటమి హామీలపై ప్రజలు ప్రశ్నించాలి”

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 31** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయి సోమేశ్. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ “బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ” కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణంలోని 17వ, 18వ వార్డుల్లో ఘనంగా నిర్వహించబడింది. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్ ఆధ్వర్యంలో చేశారు. అధికారానికి ఆశపడి చంద్రబాబు నాయుడు ప్రజలకు వందల హామీలు ఇచ్చి అవి అమలు చేయకుండా మోసం చేసిన పూర్వాపరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మోసం చేయడం చంద్రబాబుకు జన్మహక్కులా మారిందని, ఆయనను “మోసానికి బ్రాండ్ అంబాసిడర్” అనడంలో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదని విమర్శించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను గుర్తు చేసి, వాటి అమలులో ఎదురైన మోసాన్ని ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్ద క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి, కుటుంబాలకు తలపెట్టిన నష్టాన్ని వివరించారు. పింఛన్లు, రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందకపోవడమే కాకుండా, కొత్త పింఛన్లు ఇవ్వకపోవడాన్ని నేతలు తీవ్రంగా ఆక్షేపించారు. రెడ్‌బుక్ పేరిట వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులు పెట్టడం మాత్రం గట్టిగానే కొనసాగుతుందన్నారు. ఏడాదిలోనే రూ. 1.81 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న అభ్యుదయ మార్గాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.

చివరగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమిని నిలదీయాలని ప్రజలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,కో ఆప్షన్ మెంబర్ అబ్రార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి,యు.యు నాగేష్,కరే రాము, పట్టణ కార్యదర్శి గుర్వ మాభాష,జెరుబండి రఘువీర, కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,25వ వార్డు ఇంచార్జ్ జి. శ్రీనివాస్ రెడ్డి,31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, 33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేష్,నాయకులు మోనే హర్ష,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష,నియోజకవర్గ అధ్యక్షులు షరీఫ్, జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, సభ్యులు జశ్వంత్, 17,18 వార్డు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుతో మమేకం

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి.**

**రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడండి.**



**ఆదోని పల్లె వెలుగు జూలై 31** రైతుతో మమేకం అనే కార్యక్రమంలో భాగంగా గురువారం ఆదోని మండల పరిధిలోని ధనాపురం గ్రామానికి చెందిన రైతు ధనుంజయ కుటుంబాన్ని వ్యవసాయ శాఖ జె డి ఏ వరలక్ష్మి సందర్శించారు రైతుకు వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేశారు. జెడిఏ: గత సంవత్సరంలో ఏ పంట సాగు చేసావ్ ఎంత దిగుబడి వచ్చింది. రైతు: నాకు రెండు ఎకరాల పొలం ఉంది పత్తి పంట సాగు చేశాను ఎకరాకు 11 కింటాలు చొప్పున 22 క్వింటాళ్లు వచ్చిందన్నారు. జెడిఏ: రెండు ఎకరాలకు కలిపి ఎంత పెట్టుబడి పెట్టావ్ నికర లాభం ఎంత. రైతు: రూ 1,10,000 రావడంతో రూ 50 000 పెట్టుబడి కింద ఖర్చు అయింది. రూ 60000 నికర లాభంగా మిగిలిందని తెలియజేశారు. జెడిఏ: ఈ సంవత్సరం ఏమి పంట సాగు చేశావు. రైతు: మిరప పంట( బ్యాడికి రకం) సాగు చేశానని తెలియజేశారు జెడిఏ: రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడకం పెంచాలని వివరించారు. ఇంటి పరిసరాలలో కూరగాయలు పండ్లు,పూల మొక్కలు పెంచడం ద్వారా ఆహార భద్రతను మెరుగుపరచుకోవచ్చని రైతుకు తెలియజేశారు.పచ్చళ్ళు కారం తయారీ వంటి స్మాల్ స్కేల్ పరిశ్రమల ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చన్నారు సాగు చేస్తున్న ప్రధాన పంటలతోపాటు అంతర పంటలు వేసుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవచ్చని రైతు ధనంజయకు వివరించారు ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బాలవర్ధిరాజు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, ఏ ఈ ఓ సతీష్ సిబ్బంది రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మాణపు వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి





**కర్నూలుకు 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' పేరు తెద్దాం**

**ప్రతి సచివాలయ పరిధిలో పర్యవేక్షక బృందం**

**పారిశుద్ధ్య నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి**

**డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లను తొలగించాలి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో వ్యర్థాల నిర్వహణ (సి %డ% డి వేస్టేజ్) కు తీసుకొచ్చిన నూతన విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి, కర్నూలుకు 'క్లీన్ అండ్ గ్రీన్' పేరు తీసుకొద్దామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుండి నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని, దీనిని అధికారులు, సిబ్బంది సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు. వ్యర్థాల సేకరణకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి, ట్రాక్టర్‌కి రూ.500/- టిప్పర్‌కి రూ.1,000/- చొప్పున యజమానులు రవాణ చార్జీలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీటి కోసం ప్రత్యేక నెంబర్ ఏర్పాటు చేస్తామని, ఈ విధానం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు కార్యదర్శులు బృందంగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో సి %డ% డి వేస్టేజ్ నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు. త్వరలో వార్డులకు నోడల్ అధికారులను నియమిస్తామని, వారి ద్వారా వార్డుల్లో అన్ని పనులను పర్యవేక్షించేలా చర్యలను తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లను తొలగించాలని ఆదేశించారు. నగర ప్రజలు ఈ విధానానికి సహకరించాలని, క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మేము ఉన్నామంటూ. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు జూలై 31 పల్లె వెలుగు స్థానిక : ప్రొద్దుటూరు మండలం తాళ్ళమాపురం గ్రామానికి చెందిన తాడిపత్రి శ్రీను అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం ప్రొద్దుటూరు లోని హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహన, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు రమేష్,ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

## అక్రమనిర్మాణాల తొలగింపునకు ప్రతి కౌన్సిల్ మీటింగ్లో చెప్తుంటే అడ్డుకోని అధికారులు





గూడూరు పల్లెవెలుగు జూలై 31 గూడూరు నగర్ పంచాయతీ లో చైర్మన్ జె. వెంకటేశ్వర్లు అధ్యక్షత మేనేజర్ విజయలక్ష్మి కౌన్సెలింగ్ సాధారణ సమావేశాలు వాడి వేడి అధికారులు మాత్రం సదరు అక్రమ నిర్మాణాలకు. నోటీసులుజారీచేసి. చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత మళ్లీ యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయని కౌన్సిలర్లు విమర్శిస్తున్నారు. గూడూరులో మాత్రం అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాల తొలగింపునకు ప్రతి కౌన్సిల్ మీటింగ్లో చెప్తుంటే అడ్డుకోని అధికారులు కనీసంనోటీసుఇచ్చే ప్రయత్నమూచేయనివైనంఅంటూ కౌన్సిలర్ కోటవీధి కలాం భాష. మరో కౌన్సిలర్ .దస్తగిరి. వివరించారు. దానికి బదులుగా అధికారులు ఒకటికాదురెండు నోటీసులు ఇచ్చాంఅనితెలిపారు. నోటీసులు ఇస్తే అక్రమబిల్డింగ్ పనులు ఎలాచేస్తారుఅని అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు దస్తగిరి కోటవీధి కలాం భాష . దస్తగిరి మాట్లాడుతూ సామాన్యుడు తన సొంత స్థలంలో చిన్నపాటి షెడ్డు వేసుకుంటే సిబ్బంది నుంచి అధికారుల వరకు వెంటనే వాలిపోతారు. అనుమతులు తీసుకోకుండా పనులెలాచేస్తారంటూ నానా గొడవ చేస్తారు. సామాన్య ప్రజలు మెట్లు వేసుకుందాం అన్న 17వేల రూపాయలు అడుగుతారన్న రెండవ చైర్మన్ లక్ష్మణ్ . ఇలా విధుల పట్ల ఎంతో అంకితభావం ప్రదర్శించే అధికారులకు ఈ బిల్డింగ్ పనులు. ఆపలేకపోతున్నారెందుకు. ఇకనైనా అక్రమ నిర్మాణాలను పనులుతక్షణమేఆపిచేయాలని అధికారులకు తెలియజేశారు

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ.





రుద్రవరం. పల్లె వెలుగు : మండలం లోనిఎర్రగుడిదిన్నె , రుద్రవరం గ్రామాల మధ్యలో ఉన్నటువంటి నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యేభూమా అఖిల ప్రియ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని వైసిపి నాయకులకు అవన్నీ కనిపించడం లేదని. కావాలని మా పై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని ఏదైనా ఉంటే ప్రజలకు ఉపయోగ పడే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. ఎర్రగుడిదిన్నె గ్రామం నుండి రుద్రవరం వెళ్లే దారిలో నూతన బ్రిడ్జి కోసం రూ 1 కోటి 46 లక్షల రూపాయలతో భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎర్రగుడిదిన్నె గ్రామం మాజీ వైసీపీ ఎమ్మెల్యే సొంత ఊరు అయినా అందరూ వైసిపి వాళ్లే ఉన్నా కూడా ప్రజల కోసం మేము ఈరోజు బ్రిడ్జి కట్టిస్తున్నాం. అదే మా సొంత ఊరు కొత్తపల్లె లో. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి కూడా జరగలేదు అన్నారు. ప్రజలందరూ ఒకటేనని వైసిపి వాళ్ళు అయినా టిడిపి వాళ్ళైనా అవసరం ఉందని వస్తే కచ్చితంగా చేస్తామని. ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. వైసిపి నాయకులు మా పై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యేలపై లిక్కర్ కేసుల్లో జైల్ల కి తీసుకెళ్తుంటే టాపిక్ డైవర్ట్ చేయడం కోసం టిడిపి ప్రభుత్వంపై బురద జల్లే మాటలు మాట్లాడుతున్నారు.

వైసీపీ నాయకులు మాకు జగన్మోహన్ రెడ్డి ఒకటే చెప్పారు చంద్రబాబును తిట్టండి అంటూ అదే చేస్తున్నారు తప్ప. సంవత్సరం టైమ్ లోనే ఎంత అభివృద్ధి చేశాం అనేది ఎవరూ చూడడం లేదని ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నారని నెరవేరుస్తున్నామన్నారు. టిడిపి అంటేనే భూమా కుటుంబమని.

మేము గెలిస్తే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో మమల్ని గెలిపించిన ప్రజలందరికీ న్యాయం చేస్తామన్నారు. ఎర్రగుడిదీన్నే అయినా కొత్తపల్లి అయినా ఆళ్లగడ్డ తాలూకాలో ఎక్కడైనా సరే ఎవరైనా సరే ఏ సమస్య ఉన్న నన్ను అడగండి నేను పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ డైట్ కో చైర్మన్ ను కలిసిన పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య.



పోరుమామిళ్ల జులై 31 పల్లె వెలుగు పోరుమామిళ్లమండలం నకు చెందిన జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య నెల్లూరు పట్టణ నందు జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ వేములపాటి అజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. బద్వేల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని మరియు మీరు కూడా ఒకసారి బద్వేల్ నియోజకవర్గం లో పర్యటించాలని ఆయనకు వినతి పత్రం సమర్పించి బద్వేల్ నియోజకవర్గ సమస్యలు అన్నీ కూడా ఆయనకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ట్రైడ్ కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ స్పందించి తప్పనిసరిగా మధ్య నియోజకవర్గానికి నేను వస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పోరు మామిళ్ళ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంతోషముతో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

# దళితుల భూమిపై కన్నేసిన విఆర్ఓ ఎస్సీ కమిషన్ ఆగ్రహం



**వైసీపీ హయాంలో భూముల మాయం**

**బాధితుల గుండెల్లో గుబులు**

**నకిలీ పట్టాలతో నాటకాలు**

**లక్షల రూపాయలు వసుల్లో**

**ప్రభుత్వ అధికారుల సహకారంతో భూకబ్జా!**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితుల భూముల అక్రమాలకు కర్నూలు కేంద్రంగా మారాయి. కర్నూలు జిల్లాలో దళితుల భూమిపై జరుగుతున్న అక్రమాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. కర్నూల్ అర్బన్ పరిధిలో జోహారాపురం గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్లు 70/%=1, 70/=%2లోని 1975 ప్రభుత్వం పట్టా జారీ చేసిన భూములు ఇప్పుడు రాజకీయ ముసుగులో కొందరి కబ్జా చేశారంటూ బాధితురాలు తులసి ఆరోపించారు.

1975లోనే మాల చెన్నయ్య, మాల కంభగిరి అనే దళితులకు ప్రభుత్వం ఈ భూములకు పట్టా ఇచ్చింది. అప్పటి నుండి వారు అనువంశికంగా సాగు చేసుకుంటూ వచ్చారు. కానీ ఇటీవల వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే అనుచరులు అక్బర్ అలీ, చిన్నబాబు, శ్రీదేవి, సంధ్యపోగు సురేష్ లు కలిసి ఈ భూములపై కన్నేశారు.

**పోరంబోకు అన్న నమ్మకంతో లక్షల వసూలు** ఈ భూములు పోరంబోకు భూములని ప్రజలను మోసం చేసి ఒక్కొక్కరిలో లక్ష నుంచి రెండు లక్షల వరకూ వసూలు చేశారు. తరువాత ఇదే భూములు పట్టు భూములు అని తెలిసిన బాధితులు మోసపోయామంటూ కలవరపడిపోతున్నారు.

**నకిలీ సర్టిఫికెట్లతో మోసం రెవెన్యూ అధికారుల ప్రమేయం**

స్థానిక రెవెన్యూ అధికారులు విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి, విఆర్ఏ మహేశ్వరి ఈ భూముల కబ్జాలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ పొజిషన్ సర్టిఫికెట్లు సృష్టించి భూములను అక్రమంగా ఇతరులకు అమ్మారు. బాధితుల్లో ఒకరైన తులసి మాట్లాడుతూ %--% "మా తండ్రి నుంచి వరసగా వచ్చిన మా భూమిని కాజేయడానికి మాపై దాడులు జరుగుతున్నాయి. న్యాయం చేయండి" అంటూ వాపోతున్నారు.

**మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి పేరు చెప్పి బెదిరింపులు**

ఈ మోసానికి సంబంధించి వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే పేరు చెప్పగా... ఇప్పుడు స్థానిక మంత్రి పేరు చెబుతూ... బాధితులను భయభ్రాంతులకు గురి గురిచేస్తున్నారు. విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి 2009లోనే చెన్నయ్య కుటుంబాన్ని ఆశ్రయించి మూడు లక్షలు డిమాండ్ చేశాడని బాధితుల ఆరోపణ.

**ఎండార్స్మెంట్‌లో మాయ నిర్మాణాలే లేవంటూ తప్పుడు నివేదిక!** జిపిఆర్ఎస్ లో ఫిర్యాదు మేరకు %ఖఖ=%: 202504286688 ప్రకారం జోహారాపురం వీఆర్వో ఖాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించగా అక్కడ ఎటువంటి పట్టాలు మంజూరు చేయలేదు అని ఎండార్స్మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అసలు అక్కడ ఇళ్లు నిర్మాణంలో ఉన్నప్పటికీ అధికారుల దృష్టిలో కానరావడం చర్చనీయాంశమవుతోంది.

**షాక్ లో బాధితులు** విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి ఇదే పొలంలో నాయకులు తో కలిసి నకిలీ పట్టాలు సృష్టించి...ఒక్కొక్కరికి నకిలీ పట్టాలు ఇచ్చి దాదాపు 60 మందికి పైగా ప్లాట్లు అమ్మినట్లు తెలుస్తోంది. కొందరు ఇళ్లు కట్టేసే స్థితికి వచ్చారు. ఇందులో వీఆర్ఏ మహేశ్వరికి పట్టా ఉండడం గమనార్హం...అసలు విషయం వెలుగులోకి రావడంతో బాధితులు షాక్‌కు గురవుతున్నారు. తాము మోసపోయామని తెలిసి అధికారుల బాగోతంపై నిలదీస్తున్నారు.


**ఎస్సీ కమిషన్ ఆగ్రహం వెంటనే న్యాయం చేయండి**

ఇటీవల ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన బాధితులు అక్కడి అధికారులు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎస్సీ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే న్యాయం చేయాలని స్పష్టం చేసింది.

**ప్రశ్నలు కదులుతున్నాయి న్యాయం ఎప్పుడెప్పుడు?**

ఇంతకీ భూములను అక్రమంగా కాజేసిన అధికారులపై చర్యలు తీసుకుంటారా? మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తారా? ప్రజల్లో భయం, అన్యాయం పట్ల కఠినతరం కావాల్సిన సమయం వచ్చిందని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి భూకబ్జాలను నిలిపివేయకపోతే రేపటి దళితులకు భవిష్యత్తు ఎటూ ఉండదన్నది స్పష్టమవుతోంది. ఈ కేసులో అధికారులు, నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే బాధితులకు న్యాయం జరుగుతుంది.





## సుపరిపాలనలో తొలి అడుగు రహమత్ నగర్‌లో ఇంటింటి సర్వే

### ప్రజల అభిప్రాయం తీసుకున్న టీడీపీ నాయకులు



పోరుమామిళ్ల జూలై 31 పల్లె వెలుగు పోరుమామిళ్ల: రంగసముద్రం పంచాయతీ పరిధిలోని 78వ బూత్‌లో రహమత్ నగర్‌లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఓ కార్యచరణగా కొనసాగింది. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం సేకరించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి "పింఛన్ అందుతుందా?", "తల్లికి వందనం పథకం ద్వారా మద్దతు లభిస్తోందా?", "ఉచిత గ్యాస్ సిలిండర్ అందుతోందా?" వంటి ప్రశ్నలు వేయడమే కాకుండా పథకాల అమలుపై నేరుగా స్పందనలు పొందారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బండి ఓబులేసు, జగన్నాథం నాగయ్య, మోటపోతుల రమేష్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆసక్తికర స్పందన వ్యక్తమైందని వారు తెలిపారు.

## మోహన్ బాబు, మంచు విష్ణు కు సుప్రీంకోర్టులో ఊరట

సినీ నటుడు మంచు మోహన్ బాబు, ఆయన కుమారుడు మంచు విష?కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం గతంలో ధర్నా చేసినందుకు వారిపై రాష్ట్ర ప్రభుత్వం నమోదు చేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2019లో ఎన్నికల కోడ్ కేసులో తిరుపతి జిల్లాలో ఉన్న తమ విద్యా సంస్థ శ్రీవిద్యానికేతన్‌లోని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం 2019 మార్చి 22న లో సినీ నటుడు మంచు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విష? ఆందోళన నిర్వహించారు. దాంతో తండ్రి కొడుకులపై కేసు నమోదయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలను చేయాలంటూ మోహన్ బాబు, ఆయన కుమారులు మంచు విష?, మంచు మనోజ్ సహా శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల సిబ్బంది నేతృత్వంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఆ నిరసనలో ఏపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలు కూడా చేశారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా



**మహానంది, పల్లె వెలుగు** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు కోసం కొత్త ట్రాన్స్ఫార్మర్లను అమర్చుతున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఉప విద్యుత్ కేంద్రంలో మండల ఏఈ ప్రభాకర రెడ్డి ఆధ్వర్యంలో 5 ఎం. ఏ. పరికరాలను తొలగించి, వాటి స్థానంలో 8 ఎం.ఏ .కొత్త పరికరాలను అమర్చారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాల జరగకుండా, ప్రభుత్వం ప్రజల కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట విద్యుత్ శాఖ ఈ.ఈ.లు శ్రీనివాసరెడ్డి, శ్రీరాములు, ఏడీ లు సుబ్రహ్మణ్య%శీ%, ఆచార్యులు , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోయిలకుంట్లలో జగనన్న కాలనీలో నూతన గృహాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గంగుల( నాని)



**శిరివెళ్ళ: పల్లె వెలుగు–** మండల పరిధిలోని బోయిలకుంట్ల గ్రామంలో గురువారం నాడు – గ్రామ సర్పంచ్ నాగన్న ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వైయస్ జగన్ అన్న కాలనీలో వైయస్సార్ నాయకులు కె. దస్తగిరి ఆహ్వానం మేరకు నూతన గృహాన్ని ప్రారంభించారు అనంతరం ఆతిధ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ మాజీ చైర్మన్ జింకల నాగన్న, వీరితోపాటు గ్రామ వైయస్సార్ నాయకులు, వైయస్సార్ కార్యకర్తలు, గంగుల అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖండే బ్రదర్స్.

**శిరివెళ్ళ :** పల్లె వెలుగు– మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లో నాగుల కట్ట గుడి పక్కన ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి ఖండే బ్రదర్స్ గురువారం పూజ చేశారు. ఖండే రంగనాయకులు కుమారుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి జరిగిన పూజా కార్యక్రమంలో ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేద పండితుల మంత్రొచ్చరణ మధ్య రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ నేత ప్రముఖ పొలిటీషియన్ కండే శ్యామ్ సుందర్ లాల్, మరియు ప్రముఖ యోగ మాస్టర్ ఆనంద్ గురూజి మరియు ఇతర ప్రముఖులు టెంకాయ కొట్టి ఆలయ నిర్మాణానికి చేయూతనిచ్చారు. ఖండె బ్రదర్స్ గతంలో స్థలాన్ని ఉచితంగా కాలనీ ప్రజలకు దానంగా అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. నేడు అదే స్థలంలో నాగుల కట్ట ప్రక్కన ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి సైతం భూమి పూజ చేసి నిరంతరం ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడానికి తోడ్పాటు అందించినట్లు శిరివెళ్ల గ్రామ ప్రముఖులు సాయిబాబా నగర్ కాలనీ ప్రజలు పేర్కొన్నారు.. ఈ సందరరేగా పలువురు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం చేపడితే గ్రామంతో పాటు సాయిబాబా నగర్ లో నిరంతరం హనుమాన్ సంకీర్తన కొనసాగుతూ ప్రజల్లో భక్తి భావం ధైర్యం కలిగి ఆధ్యాత్మిక వైభవం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి నాగేష్ సూర రామ సుర పెద్దన్న ఉల్లి వెంకటసుబ్బయ్య శిరిమల్లె రమణయ్య శిరిమల్లె శీను మాజీ ఎంపిటిసి గంతి తానేష ఇట్టం హరి సాయిబాబా నగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నేడు మహానందిలో అమ్మవారికి 10 వేల గాజుల అలంకారం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందరరేగా కామేశ్వరీ దేవి అమ్మవారికి పదివేల గాజులతో అలంకారం చేస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి , వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. ఈ క్రమంలోని గురువారం మహిళా భక్తులందరూ గాజులతో మాలలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ ఏడాది ప్రత్యేకంగా శ్రావణమాసంలో వచ్చే ప్రతి శుక్రవారం ఒక్కో ప్రత్యేక అలంకారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే 10వేల గాజులతో అలంకారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ అలంకారాలను చూసి తరించే అందుకోసం ఆలయానికి రావాలని, అమ్మవారి కరుణాకటాక్షాలను పొందాలని కోరారు.

# ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి

### కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నీ వినతి





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31** కర్నూలు నుంచి ఎమ్మిగనూరుకు ఉన్న రహదారిని జాతీయ రహదారి స్థాయికి మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి వ్యవసాయానికి కీలకంగా ఉండడంతో పాటు, మంత్రాలయం, ఆదోని వంటి ప్రధాన కేంద్రాలను కలుపుతుంది. ప్రస్తుతం ఈ రహదారి దుర్గతిలో ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఆటంకంగా మారింది. అత్యవసర వైద్యసేవలందకుండా ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలియజేశారు. ఈ రహదారి జాతీయ రహదారి స్థాయికి అప్గ్రేడ్ చేయడం వల్ల ప్రాంతీయ అనుసంధానత మెరుగవుతుంది, వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర వాణిజ్య సరుకుల రవాణా సులభతరం అవుతుందన్నారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు త్వరగా అందించేందుకు వీలవుతుంది. దీనివల్ల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేశారు. దానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే ఈ రహదారిని నిర్మించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు కర్నూలు ఎంపీ నాగరాజు మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు

# అభివృద్ధి సంక్షేమానికి అడ్డాగా మారిన ఆళ్లగడ్డ.

### జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మెట్ల భాస్కర్.



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సారధ్యంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గం అడ్డాగా మారిందని నంద్యాల జిల్లా తెలుగు యువత ఉపాధ్య క్షులు మెట్ల భాస్కర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే శాశ్వత అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపరిచిన ఘనత ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియ కే దక్కు తుందని మెట్ల భాస్కర్ అన్నారు.పార్టీలకు ,వర్గాలకు, ప్రాంతాలకు, అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం భూమా కుటుంబానికె దక్కుతుందని అన్నారు. రుద్రవరం మండలం ఎర్రగుడి దిన్నె రుద్రవరం రస్తా మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణ ములో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనగా తాను హాజరైనట్టు మెట్ల భాస్కర్ తెలియజేశారు.

# సామాజిక సేవకు గౌరవం... సిఐ కి డాక్టరేట్.

### గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఎస్సై గా పోలీసుశాఖలో చేరినప్పటి నుండి ఎన్నో సామాజిక సేవలు చేసినందుకు గాను ప్రోఫైల్ పంపినందుకు గాను గుర్తించి ఎంపిక చేశారు. గురువారం ఢిల్లీలోని హెూటల్ అశోక్ కన్వెక్షన్ హాల్ లో హెచ్ డి ఎ సి ప్రతి నిధులైన సిఈఓ కవితా బజాజ్ చేతుల మీదుగా కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య కి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ దేశాల వారు పాల్గొన్నారు. ఈ సందరరేగా సిఐ మాట్లాడుతూ ...గౌరవ డాక్టరేట్ రావడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు.అంతేకాకుండా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు , బంధువులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు..మేనిఫెస్టో గుర్తు చేసుకుంటూ. సిక్స్ ఆర్మీల పైన



**పోరుమామిళ్ల జూలై 31 పల్లె వెలుగు** వైసీపీ క్యాడర్ గడపగడపకు ఈరోజు పోరుమామిళ్ల మండలం గానుగపెంట మరియు ఎస్వి రామాపురం గ్రామపంచాయతీల్లో చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు చేస్తూ ఒక్క ఏడాది కూటమిపాలనలో ప్రజలకు ఎంత బాకీ పడ్డారు అనే విషయంపై వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి గారు మరియు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వెంగళరెడ్డి .గానుగ పెంట .సర్పంచ్ చిన్నవీరభద్రుడు .మరియు ఎస్ వి రామాపురం సర్పంచ్ బాలయ్య .ఎంపీటీసీ కృష్ణా?రెడ్డి. వైసీపీ నాయకులు వెంకటయ్య . డాక్టర్ భాష.వెంకటసుబ్బయ్య చిన్న గురయ్యా .సంటయ్య కృష?య్య .రామ లక్ష్మయ్య. కే బాబ. లక్కినేని ఓబయ్య జెకె. నారాయణ .రమణయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ఈ సందరరేగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసి ఓట్లు వేయించుకొని గెలిచి ఇప్పుడు ఈ ఏడాది పాలనలో ప్రజలను మోసం చేయడం గుర్తు చేసుకుంటూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడ్డారో తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం. కుంటూ బడింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని రైతులకు సంబంధించి అన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎలక్షన్లకు ముందు చెప్పిన ప్రతి ఒక్క హామీని నవరత్నాల కార్యక్రమంలో పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని ప్రభుత్వ తెలియజేయడమే వైఎస్ఆర్సిపి ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు.

## బీసీ మైనార్టీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా కు ఆహ్వాన పత్రిక.



**పల్లె వెలుగు నంద్యాల.** అనంతపురం జిల్లా కేంద్రంలో లలిత కళాపరిషత్ నందు ఆగస్టు 3న రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బహుజన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణాది రాష్ట్రాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పెద్ద ఎత్తున సన్మానం చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఇషాక్ బాషా కి ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా బీసీలకు చట్టసభలలో విద్యా ఉద్యోగాలలో ప్రైవేట్ రంగాలలో 44 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఇవ్వాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆర్పిఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెరుగు శివకృష? యాదవ్, న్యాయవాది ఖాదర్ మరియు ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి.

### పదవి విరమణ పొందిన లెక్కల మాస్టారును ఘనంగా సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం.



**రుద్రవరం.పల్లె వెలుగు :** ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు. రుద్రవరం ఉన్నత పాఠశాలలో లెక్కలు మాస్టారుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సోమగౌని వెంకటరమణ గురువారం పదవి విరమణ చెందారు. ఈ సందరరేగా పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పిఆర్ టియు నాయకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు బందు మిత్రులు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి బొకేలను అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లెక్కల మాస్టారుగా వందలాదిమంది విద్యార్థులను తీర్చి దిద్ది నేడు ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడానికి కృషిచేసినందుకు గాను ప్రభుత్వము జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డును అందజేయడం జరిగిందని అన్నారు. మిగిలిన జీవితాన్ని భార్య పిల్లలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ప్రశాంత జీవితాన్ని గడపాలని మనసూర్తిగా కోరారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంజనేయపురంలో పీర్ల స్వాముల జార్తుల వేడుకలు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం మేజర్ గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురంలో మౌలాలి, ఇమాం ఖాసిం, ఆలీ అక్బర్ స్వాముల జార్తుల వేడుకలు గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు కుల మతాలకు అతీతంగా పీర్ల మఖానం చేరుకొని పీర్ల స్వాములకు పూల సూచికలు, బాసికాలు, కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఫతేహాలు నిర్వహించుకున్నారు. పీర్ల మకానాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



# వాసుదేవ్ మ్యూచువల్ సొసైటీ సేవలు మరింత విస్తరించాలి







## మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరి

**జులై 31. పల్లె వెలుగు దినపత్రిక.** వినియోగదారులకు చక్కని సేవలందిస్తూ మూడవ బ్రాంచిని ప్రారంభించుకుంటున్న వాసుదేవ్ మ్యూచువల్ సొసైటీ సేవలు మరింత విస్తరించాలని మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరి అన్నారు. రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, ఉద్యోగ విరమణ పొందినవారికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వాసుదేవ్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ బ్రాంచి, తమ సేవల విస్తరణలో భాగంగా రాంపల్లి క్రాస్ రోడ్‌లో మూడవ బ్రాంచిని గురువారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరి, జనగామ డిఎంహెచ్ఓ మల్లికార్జునరావు, వ్యాపారవేత్త రాము యాదవ్, తులసి హాస్పిటల్ జీఎం శ్రీనివాసరెడ్డి, జీనియా హాస్పిటల్ జీఎం డా. పూర?చంద్రరెడ్డి, వాసుదేవ్ సొసైటీ చైర్మన్ కావూరి రామారావు, ఎండి వై. నాగేశ్వరరావు, సీఈఓ మురళీకృష? తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరీ మాట్లాడుతూ.. నాగారంలో ప్రారంభమైన వాసుదేవ్ మ్యూచువల్ సొసైటీ అకుంఠిత దీక్ష, పట్టుదల వినియోగదారులకు చక్కని సేవలందిస్తూ మూడవ బ్రాంచిని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, జిల్లాలో మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభించి ప్రజలకు సేవలందించాలని కోరారు. వాసుదేవ్ సొసైటీ మొదటి శాఖ జిడిమెట్ల, రెండో శాఖ ఉప్పల్‌లో ప్రారంభించి, ఇప్పుడు రాంపల్లిలో మూడో శాఖతో విస్తరిస్తున్నట్టు డాక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. చైర్మన్ రామారావు మాట్లాడుతూ.. ఇప్పటివరకు 6000 కుటుంబాలకు సేవలందిస్తూ రూ.7 కోట్ల టర్నోవర్ సాధించామని, మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్నట్టు పేర్కొన్నారు. చిన్న వ్యాపారులకు రుణాల ద్వారా మద్దతు ఇస్తున్నట్టు చెప్పారు. మేము మా శాఖల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు, వారి ప్రతిభను గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటుంబాలను ఆర్థిక చేయూతనిస్తున్నామన్నారు. అంతేకాక చిన్న మరియు మధ్యతరగతి వ్యాపారస్తులకు వారి వ్యాపార అభివృద్ధికి రుణాలను మంజూరు చేస్తున్నాము. కావున సభ్యులు మరియు ప్రజలు వాసుదేవ్ సొసైటి సేవలను వినియోగించు కావాలని కోరుకున్నారు. ఎండీ నాగేశ్వరరావు, సీఈఓ మురళీకృష? మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగ విరమణ అనంతరం కోఆపరేటివ్ రంగంలో సేవలందించడం గర్వంగా ఉందన్నారు. డిపాజిట్లపై 15% వడ్డీతో పాటు నెలవారీ వడ్డీ అందించే సౌకర్యం ఉందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం మూడు శాఖల్లో 20 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యు. శ్రీనివాసరావు, ఏరియా మేనేజర్ కె. నాగరాజు, ఏజీఎం సురేష్, బ్రాంచ్ మేనేజర్ రాంబాబు, పి.శేఖర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31** పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, కోసిగి మండలంలోని చింతకుంట, పల్లెపాడు,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జీఎం శశిధర్ జీఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ూా% సోమన్న %ఖ% కిరణ్ కుమార్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

### ప్రభుత్వ కళాశాలకు గ్రీన్ బోర్డులు, కుర్చీలు పంపిణీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్



**పల్లె వెలుగు న్యూస్** తలకొండపల్లి ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థుల స్ట్రెంతు ను పెంచి, బలోపేతం చేయాలనే ముఖ్య ఉద్దేశంతోనే అని వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ కు ఈ విషయాన్ని నవతెలంగాణ రిపోర్టర్ కాలే శేఖర్ ద్వారా తెలుసుకున్న తక్షణమే స్పందించి వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ తన వంతుగా రూ,15000వేల రూపాయలతో సొంత నిధులతో ప్రభుత్వ కళాశాలకు కావలసిన గ్రీన్ బోర్డులు 2, కుర్చీలు 10 ప్రభుత్వ కళాశాలకు అందజేయడం జరిగింది. అనంతరం ఈ సందరరేగా ఉపాధ్యాయులు వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ ను ఘనంగా శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల రూపురేఖలు మారాయని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చక్కటి భవనాలు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడమే మీ అదృష్టం అని విద్యార్థులకు తెలిపారు. ఇతర వస్తువులు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వ కళాశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వం కళాశాలలో చక్కటి వసతులు కల్పించడంతోపాటు సుశిక్షితులైన అధ్యాపకులచే బోధన చేపట్టడం మూలంగా కార్పొరేట్‌కు ధీటైన ఫలితాలు వస్తున్నాయని ఆశ బావ వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు చెప్పిన సబ్జెక్టులు గాని బోధిస్తున్నప్పుడు విద్యార్థులు చక్కగా చెప్పింది విని మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన చదువుతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉన్నాయి. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి క ృషి చేయాలన్నారు.విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రణాళికయుతంగా ఆలోచించి ఆచరించాలన్నారు. ఏకాగ్రతతో చదివితే మరింత ముందుకు వెళ్లగలరని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందరరేగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు సామాగ్రిలు కావాలని తెలుపడంతో వెంటనే తక్షణమే స్పందించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ కాలే శేఖర్, అడ్మిషన్ డ్రైవ్ ఇంచార్జ్ లైబ్రేరియన్ జి. షణ్ముఖరెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, కృష? కాంత్, యాదయ్య,విజయ్ కుమార్, సంతోష్ కుమార్, వెంకన్న, పరమేష్, శ్రీనివాస్, గార్గేయ, పద్మ, శ్రీ సాయి రణిషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు



**భూపాలపల్లి జూలై 31 పల్లె వెలుగు ప్రతినిధి:** టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామంలో మొదటి దశలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ అంటేనే పేదింటి కలను నెరవేరుస్తుందని రుజువు చేసిందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి కృతజ్ఞతలు తెలియజేసి ఆనందంతో వారి ఇండ్లకు ముగ్గులు పోసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పేద ప్రజలను వారి కళలను సాకారం చేసే దిశగా ఉంటుందని, గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రుజువు చేసిందని, గత 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్, బిజెపి పార్టీలు గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసింది ఏమీ లేదని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మాత్రమే అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇచ్చిందని తెలిపారు.ఇంకా రానున్న రోజుల్లో కూడా మరెన్నో ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్రృషి చేస్తానని హామీ ఇచ్చారని గ్రామంలో అందరి సహకారంతో ఇంకా అనేక ఇండ్లు నిర్మించుకోవల్సి ఉందని ఈ కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, గ్రామ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ రావు, సతీష్ రావు, శాస్త్రాల సుధాకర్, చిట్యాల శ్రీనివాస్,దాసరి కుమార్,పైడిపల్లి కిరణ్,వాసాల రవి, బూడిద సరోత్తం, చిట్యాల భద్రయ్య,కోడారి రాజు, యూత్ అధ్యక్షుడు పాక హరీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి...



**ఆమనగల్ జులై25 పల్లె వెలుగు దినపత్రిక** భారతీయ జనతా పార్టీ ఆమనగల్ మున్సిపాలిటీ, ఆమనగల్ రూరల్ మండలం, అధ్యక్షులు అధ్యక్షతన కర్నాటి వికస్ రెడ్డి ఎర్రవోలు శ్రీనివాస్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రోజు రంగారెడ్డి జిల్లా, ఆమనగల్ మున్సిపాలిటీ, ఆమనగల్ రూరల్ మండలం నిర్వహించిన "స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల" లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి. గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోంది. బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ కౌన్సిలర్స్, వార్డు సభ్యుల, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుండి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి కైవసం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నర్సింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్, కృష? యాదవ్, చెన్నకేశవులు, జిల్లా బిసి మోర్చా నాయకుడు విష? చారి, మేడిగడ్డ మాజీ సర్పంచ్ అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ సింగంపల్లి శ్రీను, జిల్లా కౌన్సిల్ మెంబర్ సింగం శీను, బిజెపి సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి, జాంతుక జనయ్య, లండన్ చంద్రయ్య, శ్రీనివాసు, లక్ష్మణ్ రావు, ముక్తాల వెంకటయ్య, సక్రు నాయక్, నందు రాథోడ్, జయరాం, నరేందర్ రాథోడ్, ప్రవీణ్ రెడ్డి సాయి బాబా, అశోక్ యాదవ్, వడ్డే రాజు, చెక్కల సాయి, వరీకుప్పల శ్రీను, పకిర నాయక్, మహేష్, కొమురయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కడ్తాల్ జులై26 పల్లె వెలుగు దినపత్రిక** కడ్తాల్ మండల పరిధిలోని చల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దమౌని రాములయ్య గురువారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష? చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం ఉదయాన్నే స్థానిక నాయకులతో కలిసి రాములయ్య కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం యాదయ్య కుటుంబానికి రాధాకృష? చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, చలంపల్లి గ్రామ యువ నాయకుడు శివ యాదవ్ 4500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష? చల్లంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకులు శివ యాదవ్ శ్రీశైలం యాదవ్ సాయిలు ప్రభాకర్ రామకృష? నవీన్ శ్రీశైలం కాళిదాసు శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

### వచ్చే వారం జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు

జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. గురువారం ఖమ్మం జిల్లా వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి** వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉదౌటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు....

## కల్వకుర్తి మున్సిపాలిటీలో బిజెపి జెండా రెపరెపలాడాలేతల్లోజు ఆచారి



**కల్వకుర్తి జులై 25 పల్లె వెలుగు దినపత్రిక** బిజెపి తెలంగాణా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్లో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందరరేగా ఆచారి గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కల్వకుర్తి మున్సిపాలిటీలో బిజెపి జెండా రెపరెపలాడాలని దానికోసం కార్యకర్తలు నాయకులు నిరంతరంగా పనిచేయాలని గెలుపు దక్కేవరకు విశ్రమించోద్దని నాకోసం పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత నాపై ఉందని ఇకనుంచి ప్రతివారం సమీక్ష నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందరరేగా కల్వకుర్తి పట్టణం విద్యానగర్ వాసి రిటైర్డ్ ఎంప్లాయ్ ఆర్ కాళిదాస చారి బిజెపి పార్టీలో చేరారు ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్చార్జిలు బండెల రామచంద్రరెడ్డి,సూర్య కృష? గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నిరుకంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేడ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ గుండోజు గంగాధర్, సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, పెద్దారి విజయ్ కుడుముల రాంరెడ్డి, చందు ముదిరాజ్, తగుళ్ల వెంకటేష్, నరేష్ గౌడ్,కిరణ్ కుమార్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు పానుగంటి శివకుమార్,యువజన మోర్చా అధ్యక్షులు సంపతి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,అభిగౌడ్, జనరల్ సెక్రటరీలు నాపశివ, పెద్దారి పర్వతాలు, భూత్ అధ్యక్షులు, రాజు సాగర్, దేవర్ల అంజి, వాకిటి శ్రీకాంత్,శశి గౌడ్, కూన ప్రవీణ్,రాజశేఖర్,మరాఠీ శ్రీశైలం, వెంకటేష్ చారి,అఖిల్,వెంకటేష్, రమేష్ యాదవ్, నాయకులు పురం మహేశ్వర్ రెడ్డి,రమేష్ యాదవ్,బూర్గుల వెంకటేష్, అరవింద్ రెడ్డి,బూర్గుల ఆంజనేయులు, సుమంత్ గౌడ్, గోపి సాగర్, మాకం శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 20000 ఆర్థిక సాయం



**కడ్తాల్ జూలై 25 పల్లె వెలుగు దినపత్రిక** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష? చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముందుగా మైసిగండి గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ శేషు, జటావత్ చందన్ కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సం అందించారు. అనంతరం సరికొండ గ్రామ పంచాయతీకి చెందిన నీలాల యాదయ్య బోయిన గుట్ట తండా కు చెందిన హున్ని కుటుంబాలను పరామర్శించి ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసి సక్రి మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదయ్య నాయకులు జంగయ్య గోపాల్ శంకరయ్య వెంకటయ్య ప్రవీణ్ కుమార్ మల్లేష్ రాజశేఖర్ జైపాల్ పత్తి రవి శ్రీను గోపి అంజి ఈశ్వర్ భాస్కర్ శంకర్ లాలు గోపాల్ సుబ్బు దర్గయ్య సాబీర్ నరసింహ నాయకులు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు !

**నాగర్ కర్నూల్ జులై 26 పల్లె వెలుగు దినపత్రిక** నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లి గ్రామం లో%దీ=ూ% పార్టీకి చెందిన అనేకమంది ప్రముఖ గ్రామ నాయకులుకాంగ్రెస్ పార్టీలోకి అధిక ఉత్సాహంతో చేరిక.కాంగ్రెస్ పార్టీ లోకి అడుగుపెట్టిన వారికిఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారుకండువా కప్పి, ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ . ప్రజల మద్దతుతో, నాయకుల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుంది. గ్రామీణాభివృద్ధికి ఇది కొత్త దిశగా మారుతుంది." అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుపార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

### మహేశ్వరం నియోజకవర్గ పర్యటన లో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు గారు...

# ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెల



## స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం - ఎన్.రామచందర్ రావు

మహేశ్వరం జులై25 పల్లె వెలుగు దినపత్రిక తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావులి గారు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందరరేగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు గారు ఈరోజు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారితో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎన్.రామచందర్ రావు గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి గారు నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు గారు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర? రెడ్డి, రామకృషా?రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల బల్మూర్ మండలం



నాగర్ కర్నూల్ జులై 25, పల్లె వెలుగు దినపత్రిక బల్మూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల బిజెపి మండల అధ్యక్షులు బాలస్వామి యాదవ్ గారు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ లికార్యక్రమానికి ఎన్నికల ఇన్చార్జి వెంకట్ శెట్టి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు గారు రైల్వే బోర్డు నెంబర్ మాజీ జెడ్పిటిసి ఆంబోతు ధర్మనాయక్ గారు మాజీ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ గారు జనరల్ సెక్రెటరీ సైదులు యాదవ్ గారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు మడియ రాధమ్మ సీనియర్ నాయకులు వెంకటయ్య గారు పటేల్ బాలయ్య గారు మాజీ సర్పంచ్ జానకి రాములు గారు సీనియర్ నాయకులు ఉప్పర్ రాములు గారు సీతారాం రెడ్డి సీనియర్ నాయకులు. డి సైదుల్ గారు. మండల ఉపాధ్యక్షులు మల్లయ్య గారు మాడుగుల శివాజీ గారు కోశాధికారి రామాచారి గారు బల్మూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ ముదిరాజ్ మండల బిజెపి పదదికారులు, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యశాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, వ్యూహాలపై చర్చించబడింది. బిజెపి పార్టీ అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుందని సమావేశంలో తెలియజేయబడింది.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి జులై 31 పల్లె వెలుగు ప్రతినిధి: పోలీసు శాఖలో 35 ఏళ్ల పాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న రేగొండ ఏఎస్ఐ మల్యాల ప్రభాకర్, ఘనపురం ఏఎస్ఐ బైరీ అబ్బయ్యలను, జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ పూలమాలలు,శాలువాలతో సన్మానించి,వారికి జ్ఞాపికను అందజేసారు. ఈ సందరరేగా సుదీరకాలం క్రమశిక్షణతో,బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని, అంకిత భావంతో ఇరువురు పోలీసు అధికారులు ప్రజలకు విశిష్ట సేవలందించారని ఎస్పీ కొనియాడారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని,వారి భావిజీవితం..సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ ఏ. నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్ జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత,యాదిరెడ్డి, పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్, అబ్బయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ తల్లి ఎల్లమ్మ దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి డాక్టర్ సీతక్క..



ములుగు జిల్లా ప్రతినిధి జులై 31 (పల్లె వెలుగు న్యూస్) ఈ రోజు తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ గారి తల్లి అర్రెం ఎల్లమ్మ గారు అనారోగ్యం తో ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మకు హాజరు అయి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల ,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నక్సలైట్ల ముసుగులో డబ్బులు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు చిట్యాల సిఐ డి మల్లేష్



నక్సలైట్ ముసుగులో వసూళ్లకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు చిట్యాల సిఐడి మల్లేష్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ప్రకారం పలిపాటి గోపాల్ రావు గ్రామం రంగయ్యపల్లి మండలం రేగొండ కి చెందిన వ్యక్తి ఈ మధ్యలో తాగుడికి మరియు పేకాటకు బానిసై ఖర్చులు ఎక్కువ అయ్యి అడ్డదారిలో పైసలు సంపాదించాలని ఉద్దేశంతో నక్సలైట్ల పేరుతో తనే ఒక లేఖను సృష్టించి దాదాపు 10 రోజుల క్రితం చిట్యాల మండలంలోని శాంతినగర్ సమీపంలోని లక్ష్మీనరసింహా రైస్ మిల్ కి వెళ్లి ఓనర్ శేకరయ్యను కలిశాడు.మావోయిస్టు పార్టీ వారు ఇచ్చినట్లుగా ఒక కవర్ను అందించగా శేకరయ్య ఆ కవర్ను చించి అందులోని మావోయిస్టు వారు రాసినట్లుగా గోపాల్ రావు రాసిన విషయాన్ని చదవగా పార్టీ యొక్క ఆదేశానుసారం మీరు పార్టీ కోసం 25 లక్షల రూపాయలను పార్టీకి కి చందా రూపకంగా మీ యొక్క స్తోమతకు తగ్గట్టు డబ్బులు ఇవ్వాలని చెప్పి ఆ లేఖలో కోరడం జరిగింది.మరియు ఇవ్వటికిప్పుడు ఒక లక్ష రూపాయలను ఇవ్వాలని చంపేస్తానని బెదిరించాడు. 25 లక్షల రూపాయలను వారం రోజుల్లో ఇవ్వని మీరు ప్రాణాలతో ఉండరని శేఖరయ్యతో చెప్పి హెచ్చరిస్తూ అతన్ని భయపెట్టేదు.ఇట్టి విషయం గురించి శేఖరయ్య బుధవారం చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పక్కా సమాచారముతో గురువారం రోజున అట్టి డబ్బులు తీసుకుందామని గోపాల్ రావు తన ద్విచక్ర వాహనం పై లక్ష్మీనరసింహా రైస్ మిల్లు కి వెళ్ళే టైంలో కైలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉదయం%శీ% పోలీసు వారు వాహన తనిఖీ చేస్తూ గోపాల్ రావు ని పట్టుకొని తమదైన శైలిలో విచారించగా నిజం ఒప్పుకున్నాడు.తదుపరి రిమాండ్ కు తరలించడం అయినదని చిట్యాల సిఐ తెలిపారు.ప్రజలు ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని నక్సలైట్ లేదా మావోయిస్టు ల పేరుతో గానీ ఎవరైనా చందాల వసూళ్లకు పాల్పడితే నిరభయంగా పోలీస్ ల దృష్టికి తీసుకు రావాలని కోరారు.

## దేవాలయాలు అభివృద్ధి చెందితేనే,ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుంది.. -సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు..

### కుందారం తండా శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికై.. రూ.2,50,000/-(రెండు లక్షల యాభై వేల) విరాళం..





వెల్దండ జులై 31 పల్లె వెలుగు దినపత్రిక వెల్దండ మండలం కుందారం తండాశ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తదనంతరం, దేవాలయాభివృద్ధి ని ఉద్దేశించి మాట్లాడుతూ... దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని,ఆలయాలు అభివృద్ధి చెందితేనే ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుందని,కుందారం తండా దేవాలయ అభివృద్ధికి గత పర్యటనలో ఇచ్చిన (రూ.2,50,000/-)హామీ మేరకు మొదటి విడతగా ఒక లక్ష రూపాయల చెక్ అందించడం జరిగిందని,ఈరోజు దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహప్రతిష్ఠాపన చేస్తున్న సందర్భంగా,రెండో విడతగా ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్ ను దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశామని,శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో కుందారం తండా ప్రజలందరు పాడిపంటలతో సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని తెలియజేశారు..దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని దేవాలయ అభివృద్ధికి అడిగిన వెంటనే రూ.2,50,000/- సహకారం అందించి మా దేవాలయ నిర్మాణానికి తోడ్పాటునందించినందుకుమా కుందారం తండా తరుపున సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,వారి స్వామి వారి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ గన్య నాయక్,మాజీ సర్పంచ్ సవేందర్,లోక్యా నాయక్,దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోతిలాల్, భగ్య,లోకేష్, సొమ్లా, శంకర్,నవీన్,సురేష్,ప్రవీణ్,మహేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## రేవంత్ సర్కార్ లో లంబాడీలకు గుర్తింపు లేదు దశరథ్ నాయక్

కల్వకుర్తి జులై 31 పల్లె వెలుగు దినపత్రిక కాంగ్రెస్ ప్రభుత్వం లో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఒక్క లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. లంబాడీలకు జరిగిన అన్యాయం గురించి లంబాడి విద్యార్థి సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ముందస్తుగా ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ తో పాటు పలువురు నాయకులను కల్వకుర్తి పోలీసులు అరెస్టు చేశారు. మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అరెస్టు అయిన వారిలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు పాండు నాయక్ శీను నాయక్ మోతిలాల్ నాయక్ కిషన్ నాయక్ చందర్ నాయక్ కిషన్ నాయక్ భిక్యా నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అజిలాపూర్ యు పి ఎస్ స్కూల్లో హిందీ ఇంగ్లీష్ సోషల్ సబ్జెక్టులకు టీచర్లను నియమించాలి

వెల్దండ జులై 25 పల్లె వెలుగు దినపత్రిక వెల్దండ మండల పరిధిలో ఉప్పల గట్టు తండా, రావి చెట్టు బాయి తండా , పోచమ్మ గడ్డ తండా స్కూళ్లకు పెయింటింగ్ వేయించాలి ఈరోజు %గణుఖ% ఆధ్వర్యంలో సమస్యలు తెలుసుకోవడానికి వెల్దండ మండలం అజిలాపూర్ ప్రాథమికోన్నత (%ఖుూ%)పాఠశాల, ఉప్పలగట్టు రావి చెట్టు బాయి తండా పోచమ్మ గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో సర్వే చేయడం జరిగింది. ఈ సందరరేగా %గణుఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ అజిలాపూర్ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7,8 తరగతులకు క్లాసులు చెప్పడానికి హిందీ ఇంగ్లీష్ సోషల్ టీచర్లు లేరని, %వీజుూ% గారు %ణజుూ% గారు స్పందించి విద్యార్థులకు సరిపడా సబ్జెక్టులకు సంబంధించి టీచర్లను నియమించాలని అన్నారు. అదేవిధంగా ఉప్పల గట్టు తండా రావి చెట్టు బాయి తండా, పోచమ్మ గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలకు పెయింటింగ్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### అమ్రాబాద్ లో ప్రజా సమస్యలే బిజెపిని గెలిపిస్తుంది:- బిజెపి నాగర్ కర్నూల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి



అచ్చంపేట జులై 26 పల్లె వెలుగు దినపత్రిక అమ్రాబాద్ మండల కేంద్రం %వీఖ% ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి గారు పాల్గొని మాట్లాడుతూ రాబోయే %వీజుూ% స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారిలో ఒకరిగా కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అభ్యర్థులు కష్టపడి మన ఐక్యత మన బలం మన కష్టపడితే విజయం మనదే ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాజీ మండల అధ్యక్షులు గోలి రాజుగారు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ గారు గాదే అశోక్ బట్టి పరమేష్ ఏలిజాల చంద్రయ్య నోముల రాజు గౌడ్ నోముల శంకర్ గౌడ్ భోగరాజు శంకర్ నోముల లక్ష్మీనారాయణ గౌడ్ పరమేష్ శంకర్ ప్రసాద్ వెంకన్న ప్రశాంత్ కదారి లక్ష్మణ్ నిలేష్ భరత్ రాజు అభిరామ్ అజయ్ నిలేష్ నోముల శంకర్ గౌడ్ మాదని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

ఆమనగల్ జులై 26 పల్లెవెలుగు దినపత్రిక :బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం జాతీయ రహదారి పై బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా గిరిజన రాష్ట్ర నాయకుడు,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్య నాయక్ విచ్చేసి అభిమానులు, కార్యకర్తల నడుమ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేశారు.అనంతరం కేక్ ను అభిమానులు,కార్యకర్తలు తినిపించారు. ఈ సందర్భంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పూలమాలలు,పుష్పగుచ్చాలతో శ్రీనివాస్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలోని పలు గ్రామాలనుండి పార్టీ శ్రేణులు,సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అభిమానులు తరలివచ్చి బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ వేడుకల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ పంతు నాయక్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మైనార్టీ నాయకులు ఖలీల్,గుత్తి బాలస్వామి,యూత్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉంటం యాదయ్య,మున్సిపాలిటీ కార్యదర్శి శివకుమార్,వరికుప్పల గణేష్,మహేష్ నేత,నాగిళ్ల జగన్,గండికోట శంకర్,పరమేష్,శెట్టిపల్లి వెంకటయ్య,భీమయ్య,ఎనమళ్ల రమేష్,ఏడెల్లి రమేష్,ఉంటం గిరి,గణేష్ నాయక్,బయ్య దేవేందర్, దేరంగుల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వలా గ్యాస్ తో, భారత్ కి ఉజ్వల భవిష్యత్తు

## పొగబారిన బతుకులలో వెలుగులు నింపిన మోదీ గారు. బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు.

**కల్వకుర్తి పల్లె వెలుగు న్యూస్** దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవితాన్ని సుఖమయం చేసేందుకు, వారి ఆరోగ్యాన్ని కాపా డడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం 2016 మే 1న కేంద్రంలోని బీజేపీ సర్కారు 'పీఎం ఉజ్వల యోజన'ను ప్రవేశపెట్టింది. 2019 సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్లకు పైగా ఇండ్లకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ గా పెట్టుకున్నాను. కేవలం ఏడు నెలల లోనే ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి దేశంలో ఎనిమిది కోట్లకు పైగా ఆడబిడ్డలను కట్టెల పొయ్యి, పొగ నుంచి విముక్తి చేశారు. గతంలో కట్టెల పొయ్యిపై వంట చేసి అష్ట అష్ట కష్టాలు పడుతూ మహిళలు సగం రోజు వంట గదిలోనే గడిపేవారు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చాక ఆడబిడ్డల కట్టెల పొగను, కష్టాలను దూరం చేసారు. గతంలో కట్టెల, బొగ్గు, పిడకల పొయ్యిలతో వంట చేయడంతో వచ్చే పొగతో దేశవ్యాప్తంగా యేటా సుమారు ఐదు లక్షల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెప్పింది. అందులో ఎక్కువ గా మహిళలే ఉండేవారు. ఇటీవల దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజనతో మహిళలకు శ్వాసకోశ,ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధులు 28 శాతం తగినట్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఇండియన్ టెస్ట్ సొసైటీ, టెస్ట్ రీసెర్ఛ్ ఫౌండేషన్ ఈ మధ్యకాలంలో నివేదికలు వెల్లడించింది..గతంలో ప్రతి ఎంపీకి 25 కూపన్లు ..గతంలో ఎంపీకి యేటా 25 గ్యాస్ కనెక్షన్ కూపన్లు ప్ర భుత్వము ఇచ్చేది. వారు తమ పార్లమెంట్ పరిధిలో 25 కూపన్లు 25 కుటుంబాలకు ఇవ్వడమే గర్వంగా భావించే వారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం పదేండ్లు 2014 వరకు దేశంలో కేవలం 13 కోట్ల మందికే గ్యాస్ కనెక్షన్లు ఉండేవి, ప్రధానమంత్రి సరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత పీఎం ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన 2.0 ద్వారా రేషన్ కార్డు ఉండి 18 యేండ్లు నిండిన మహిళల కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంతో, గత పదేండ్లలో యేండ్లలో దేశవ్యాప్తంగా 12 కోట్ల కు టుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందించారు. ఇందులో మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 12 లక్షల మందికి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి వారి పొగ బారిన బతుకులలో ప్రధాని మోడీ వెలుగుల లో నింపారు. దీంతో మహిళలకు వంట సమయం ఆదా చేయడంతో స్వయం



ఉపాధి ద్వారా కుటుంబాలయం పెరుగుతుంది. మన దేశంలో అమలు చేస్తున్న ఉజ్వల యోజన యోజన పథకాన్ని ఘన, బంగ్లాదేశ్ లాంటి ఆగ్రా దేశాలు మన దేశంలో అధ్యయనం చేసి వాళ్ల దేశాలలో అమలు చేయాలని భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నా యకత్వంలో ఇలాంటి బహుత్కర పథకాలను దేశంలో అమలు చేస్తూ, వికసిత్ భారత్ దిశగా దేశాన్ని ప్రగతి పథం వైపు నిలిపేందుకు కృషి చేస్తున్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**వెల్దండ జులై 31 పల్లె వెలుగు దినపత్రిక** ముందస్తు వెల్దండ పోలీస్ స్టేషన్ లో అరెస్టు తెలంగాణ రాష్ట్రం లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వాలని %యానూయా ఢ +ఖూ% ఆధ్వర్యంలో నేడు గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని బయలుదేరుతున్న సమయంలో %యానూయా% మండల ప్రెసిడెంట్ నర్సింగ్ నాయక్ మండల వైస్ ప్రెసిడెంట్ రఘునాయక్ రాహుల్ రవీందర్అరెస్ట్ ను గిరిజన విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండిస్తుంది .అక్రమ అరెస్టులతో మా ఉద్యమాలను ఆపలేరు అలాగే లంబడలకు మంత్రి పదవి ఇచ్చే వరకు మా పోరాటం ఆగదు.లంబాడాలకు మంత్రి పదవి ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...



**పల్లవెలుగు దినపత్రిక** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కిషన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.. హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాసరెడ్డి ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఆయనతో ఫుడ్ కమిషన్ వ్యవహారాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ గోవర్ధన్ జ్యోతి తదితరులు ఉన్నారు..

# కార్మికుల ఆకలి అరుపులపై ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్న సిపిఐ నేతలు





**రంగారెడ్డి శంషాబాద్ (పల్లె వెలుగు ప్రతినిధి)**

ఐదు రూపాయల భోజనానికి శంషాబాద్ లేబర్ అడ్డా కార్మికుల వినతులు వర్ధిలేకపోతున్నాయి

గత ఎన్నికల్లో హామీలిచ్చిన నేతలు ఇప్పుడు పట్టించుకోవడం లేదని మండిపడుతున్న కార్మికులు

ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై ధర్నాకు సన్నద్ధత సిపిఐ నేతల పిలుపు శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద పనిచేస్తున్న రోజువారి కార్మికులు ఐదు రూపాయల భోజనం అందించాలని ప్రభుత్వాన్ని పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉప్పల్ కమిషనర్ వంటి అధికారులకు విన్నపించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరాశకు గురయ్యారు."మేము పేదలు కావచ్చు గాని మాకూ గౌరవంతో జీవించాలనే హక్కు ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నేతలు మర్చిపోయారు. ప్రేమలేని పాలకుల వల్ల మా జీవితం మిగిలేదేంటి?" అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఐ నాయకులు %--% మండల కార్యదర్శి నర్రా గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం స్టేట్ కమిటీ సభ్యుడు గిలక రాజు, నరేష్ తదితరులు ఈ అంశంపై కార్మికులతో చర్చించారు. త్వరలో ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై పెద్దఎత్తున ధర్నాకు పిలుపునివ్వాలన్న ఆలోచనలో ఉన్నట్టు వెల్లడించారు."స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట కూడా నిరసన చేపడతాం. మాటలు కాదు... చర్యలు కావాలి" అని నేతలు హితవు పలికారు.

# జనహిత పాదయాత్రలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి రాజేంద్రనగర్ (పల్లె వెలుగు ప్రతినిధి):** ఇన్చార్జి వర్యురాలు శ్రీ మీనాక్షి నటరాజన్ చేపట్టినటువంటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పరిగి నియోజకవర్గంలో వికారాబాద్ మీదుగా ఈరోజు నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర మరియు శ్రమధానం కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివ ృద్ధి ప్రదాత గౌరవ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. మరియు శేర్లింగంపల్లి శాసనసభ్యులు శ్రీ అరికెపూడి గాంధీ కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి పార్టీ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్ మండల మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్ అ ప్రభాకర్ యాదవ్ నీళ్ళ. శ్రీధర్ గౌడ్ మరియు ప్రవీణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోకి బర్రెలు

## షెడ్ కూల్చివేతకు ఎమ్మెల్యేని కారణమని ఆరోపణ నిరసన వ్యక్తం చేసిన బాధితులు భూపాలపల్లి సంచలన ఘటన



**భూపాలపల్లి జూలై 31 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లిలో సంచలన ఘటన చోటు చేసుకుంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్యాంపు కార్యాలయంలోకి బర్రెలును తొలారు. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలోని డెయిరీ ఫాం నిర్వహించుకుంటున్న వారి షెడ్ ను మున్సిపల్ అధికారులు కూల్చేశారు. దీంతో బాధిత మహిళ బర్రెలను తీసుకొచ్చి క్యాంపు ఆఫీసులోకి తోలారు. ఎమ్మెల్యే ఆదేశాలతోనే తమ షెడ్ కూల్చేశామని అధికారులు చెబుతున్నారని, ఎమ్మెల్యే తమకు న్యాయం చేసే వరకూ బర్రెలు ఇక్కడే ఉంటాయని బాధితులు భీష్మించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆశా వర్కర్‌ను అవమానించిన ల్యాబ్ టెక్నీషియన్‌పై చర్యలు, మెమో జారీ, క్షమాపణతో సమస్య పరిష్కారం

**వెలుగోడు, జూలై 31 పల్లె వెలుగు** వెలుగోడు పట్టణంలోని ప్రభుత్వ సీహెచ్‌సీ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆగస్టిన్ రత్నరాజు, రక్తపరీక్షల కోసం వచ్చిన ఆశా వర్కర్ మేరీ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ వ్యవహారం స్థానికంగా కలకలం రేపింది.ఆశా వర్కర్ మేరీ గత 18 సంవత్సరాలుగా వెలుగోడు ప్రభుత్వ వైద్యశాలలో సేవలందిస్తున్నదిగా తెలుస్తోంది. బుధవారం ఓపీ తీసుకొని, డాక్టర్ సూచించిన రక్తపరీక్షల కోసం ల్యాబ్‌కి వెళ్లిన ఆమె, పరీక్ష అనంతరం తన భర్తతో కలిసి గంటల తరబడి రిపోర్ట్ కోసం ఎదురుచూసినట్లు తెలిపింది. రిపోర్ట్ ఇవ్వమని అడిగిన సమయంలో ల్యాబ్ టెక్నీషియన్ దురుసుగా ప్రవర్తించి, దూషణలు చేస్తూ "నీకేమైనా మెంటలా? మళ్లీ చేస్తాలే!" అంటూ ఆమెను కించపరిచాడని ఆమె ఆరోపించారు.ఈ ఘటనను యూనియన్ నాయకులకు తెలియజేయగా, వారు వెంటనే స్పందించారు. బుధవారం రాత్రి డీఎంహెచ్‌ఓకి ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం సీఐటియు మండల అధ్యక్షుడు నాగమోహన్, సిపిఎం శాఖ కార్యదర్శి మహమ్మద్ రఫీ నేత ృత్వంలో ఆశా వర్కర్లు డీడీ ఓ సులోచనకు వినతిపత్రం అందజేశారు. ల్యాబ్ టెక్నీషియన్‌పై కఠిన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ విషయమై స్పందించిన వైద్యాధికారి సులోచన, ల్యాబ్ టెక్నీషియన్‌కు మెమో జారీ చేయడంతో పాటు, ల్యాబ్ బాధ్యతల నుంచి తప్పించి ఇతర విధుల్లోకి బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక, యూనియన్ నేతల ఒత్తిడితో ల్యాబ్ టెక్నీషియన్ ఆగస్టిన్ ఆశా వర్కర్ మేరీకి బేషరతుగా క్షమాపణ చెప్పడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.అయితే, తగిన విధంగా చర్యలు కొనసాగించకపోతే, మళ్లీ ప్రత్యక్ష ధర్నా చేపడతామని సీఐటియు నాయకులు హెచ్చరించారు. అలాగే ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా తగిన సూచనలు ఇవ్వాలని వారు వైద్యాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బీ. వరలక్ష్మి, ముంతాజ్, చంద్రకళ, రవణమ్మ, తులసి, భాగ్యలక్ష్మి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు


# లేఅవుట్‌లోని ఖాళీ స్థలం కబ్జా..!

## పట్టించుకోని దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు





**జులై 31 పల్లె వెలుగు దినపత్రిక** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల్‌లో గల ఓ లే అవుట్ లోని ఖాళీ స్థలం కబ్జాకి గురవుతోంది. సామాజిక కార్యక్రమాల కోసం వినియోగించాల్సిన లేఔట్ లోని ఖాళీ స్థలాన్ని పక్కనే ఉన్న ప్లాట్ యజమాని ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేపడుతుంటే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని చీర్యాల సర్వే నంబర్ 166 లేఅవుట్‌లో ప్లాట్ నెంబర్ 111 పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా జి+2 నిర్మాణం చేపడుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. సామాజిక అవసరాల కోసం వినియోగించాల్సిన లేఅవుట్ ఖాళీ స్థలాలను పరిరక్షించాల్సిన మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణం విషయమై, దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు మండిపడుతున్నారు. ధర్మ బోధన చేయాల్సిన అర్చకుడే అక్రమ నిర్మాణం చేపడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాజిక అవసరాల కోసం వినియోగించవలసిన విలువైన ఖాళీ స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.




## జగన్ పర్యటనపై మూడు కేసులు నమోదు

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ నెల్లూరు పర్యటనలో మూడు పోలీసు కేసులు నమోదయ్యాయి. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు నిబంధనలు ఉల్లంఘించడంతో పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. మాజీ మంత్రి ప్రసన్న ఇంటికెళ్లే రోడ్డు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలు లాగిపడేసి.. పరుగులు తీశారు. దాంతో కావలికి చెందిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మాలకొండయ్య బారికేడ్ కింద పడిపోవడంతో చేయి విరిగింది. ఈ ఘటనలో ప్రసన్న, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, పాతపాటి ప్రభాకర్ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ పర్యటన సందరరేగా రోడ్డుపై ధర్నా చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించినందుకు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మరికొందరిపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్ ర్యాలీ చేపట్టినందుకు దర్గామిట్ట పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

## పదవి విరమణ ఉపాధ్యాయుల కు ఘనంగా వీడ్కోలు



**వెల్దండ జూలై 31 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో శ్రీమతి మామిడాల ఆండాలు గారి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి అయిన శ్రీ ఎస్ చంద్రుడు గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ రమేష్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మరియు శ్రీ యుగంధర్ రెడ్డి హైకోర్టు న్యాయవాది మరియు ఆపస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గారు ప్రధాన వక్త గా పాల్గొన్నారు. రాష్ట్ర పండిత పరిషత్ అధ్యక్షులు నర్సింలు గారు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె చేసిన సేవలను గుర్తు చేసి కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు గారు , వెల్దండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవీందర్ గారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశం మేరకు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూపాలపల్లి జూలై 31 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో ఇటీవల మ ృతి చెందిన కీర్తి శ్రీకాంత్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా వారి సభ్యులకు 50 కేజీ ల బియ్యాన్ని మరియు ఆర్థిక సాయం 2500 రూపాయలు అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకొని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కాల్వ రామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి మారగాని సరస్వతి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బొచ్చు స్వామి, మాజీ ఉపసర్పంచ్ కొండపర్తి శంకర్ మూర్తి, యాదవ సంఘం అధ్యక్షులు గుండెబోయిన క్రాంతి కార్యకర్తలు తాళ్లపల్లి కిరణ్ కొడాలి బాలరాజు మాదం దినేష్ కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో జులై 31: పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆగస్టు 1 తేదీన జమ్మలమడుగు మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా.. గూడెం చెరువు గ్రామంలో లబ్దిదారు గృహానికి వెళ్ళి పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక నేతలతో భేటీ అవుతారు. అనంతరం గండికోటలో పలు అభివృధి, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

షెడ్యూల్: శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ ఎయిర్పోర్ట్ కు 10:55 గంటలకు చేరుకొని, అక్కడి నుండి 11.00గం లకు ప్రత్యేక విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి 11.45 గంటలకు చేరుకుంటారు. 11.55గం లకు హెలిక్యాప్టరులో బయల్దేరి.. మధ్యాహ్నం 12.15 కు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోనీ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆయనకు అక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, స్వాగతం పలికిన తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 12.25గం లకు గూడెంచెరువుకు చేరుకుంటారు. 12.45 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిస్తారు. 12.50గం లకు గూడెంచెరువులోని ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 2 గంటల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. 2 నుంచి 2.30 వరకు విశ్రాంతి తీసుకుంటారు. 2.30కి బయల్దేరి 2.35కు నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్ చేరుకొని 3.35 వరకు అక్కడి స్థానిక కేడర్ నేతలతో సమావేశం అవుతారు. అనంతరం తిరిగి జమ్మలమడుగు హెలిపాడ్ వద్దకు 3.40 కి చేరుకొని అక్కడి నుండి 3.45కు హెలిక్యాప్టరులో బయల్దేరి 3.55 గంటలకు గండికోట హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. 4 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 4.05 గంటలకి గండికోట వద్దకు చేరుకుంటాను. అక్కడ ఓబెరాయ్ హెూటల్, జార్జ్ వ్యూ పాయింట్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.



అనంతరం సాయంత్రం 4:35 గంటల నుండి 5:25 గంటల వరకు జెకె రిసార్ట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టేక్ హెూల్డర్స్, ప్రాజెక్టు డెవలపర్లతో సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటలో బయల్దేరి 5.50కి కడప విమానాశ్రయం చేరుకుంటారు. 6 గంటలకు కడప నుంచి బయలుదేరి 6:40కి గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకునీ.. రాత్రి 7.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# నానో ఎరువుల వాడకం నేలకు శ్రేయస్కరం,రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ..



**వెలుగోడు, జూలై 31 పల్లె వెలుగు** వెలుగోడు గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం మరియు రైతు శిక్షణ కార్యక్రమం ఏడీఏ సరళమ్మ, ఎంఏఓ స్వాతి, అగ్రికల్చర్ ఆఫీసర్ హేమ సుందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,నానో యూరియా, నానో డీఏపీ వంటివి సాధారణ ఎరువుల కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో పనిచేస్తాయని,తెలిపారు. స్ప్రే రూపంలో మొక్కకు నేరుగా పోషకాలు అందే విధంగా ఇవి పనిచేస్తాయని, దాంతో భూమికి రసాయనాలు చేరకుండా నేల శుద్ధిగా ఉండటానికి సహాయపడుతాయని వివరించారు.నానో ఎరువుల ప్రయోజనాలు:మొక్క మాత్రమే అవసరమైన పోషకాలు పీల్చుకుంటుంది. నేలలో ఎరువుల మిగులు పోషకాలు చేరే అవకాశం ఉండదు. నానో డీఏపీ ధర సాధారణ డీఏపీ కంటే తక్కువ. ఫలదశకు ముందు వరకు వీటి వాడకం ఉత్తమం. నేలలో ఫర్టిలైజర్ తటస్థతను పెంచి, వ్యవసాయ నాణ్యతను మెరుగుపరుస్తుంది.ఈ ఎరువులు ప్రస్తుతం మండలంలో అందుబాటులో ఉన్నాయని, రైతులు దీనిని వినియోగించి ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచించారు. కొత్త టెక్నాలజీని స్వీకరించి ప్రకృతి పరిరక్షణతో కూడిన వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వారు ఆకాంక్షించారు.

# రైతులకు అవగాహన సదస్సు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, కోసిగి మండలంలోని చింతకుంట, పల్లెపాడు,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %సూావీ% లింగన్న, %యా% సోమన్న %ఖ% కిరణ్ కుమార్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలో నూతన బస్ స్టేషన్ పనులు షురూ...



**ములుగు జిల్లా బ్యూరో పల్లె వెలుగు ) జూలై 31 :** టి ఎస్ ఆర్ టి సి ములుగు జిల్లా బస్ స్టేషన్ మోడరన్ బస్ స్టేషన్ గా నిర్మించడానికి (01-08-2025)నేటి నుండి మూసివేసి మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు మొదలు పెట్టామని డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు ములుగు జిల్లాలో మోడల్ బస్ స్టేషన్ నిర్మాణం కొరకు మంత్రివర్యులు సీతక్క ములుగు జిల్లా అభివృద్ధి చెందాలని కృషి చేసి బస్ స్టేషన్ నిర్మాణం కోసం సుమారు 5 కోట్లతో నిర్మాణం చేయాలని అనుమతులు తీసుకొచ్చారు మోడల్ బస్ స్టేషన్ ములుగు పరిసర ప్రాంత ప్రజలకు సకల సౌకర్యాలతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు ములుగు జిల్లాలో ప్రయాణికులకు సౌకర్యార్థం తాత్కాలిక బస్ స్టేషన్ ను అన్ని సౌకర్యాలతో డి ఎల్ ఆర్ గార్డెన్ ప్రక్కన నిర్మించడమైనది. జిల్లాలలోని ప్రజలు ప్రయాణికులు మాతో సహకరించాలని డిపో మేనేజర్ రవి చందర్ ప్రకటనలో తెలిపారు

# కింజరాపు కుటుంబంలో పెళ్లి సందడి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు, శ్రీకాకుళం జిల్లా వాసులు



**కోటబొమ్మాలి చీఫ్ బ్యూరో జులై 31 పల్లె వెలుగు** శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలానికి చెందిన నిమ్మాడ గ్రామం మరోసారి ఉత్సాహానికి, ఆనందానికి వేదికైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోదరులు కింజరాపు ప్రభాకర్ పెద్ద కుమారుడు అశోక్ మరియు శ్యామల ప్రణవి ల వివాహం శుక్రవారం తెల్లవారుజామున వైభవంగా జరిగింది. ఈ శుభ సందరాన్నే పురస్కరించుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ, పారిశ్రామిక, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు, కుటుంబ స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వివాహ వేడుకలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్లి పందిరి సందడి, సాంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా సాగిన ఈ వేడుక అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చింది. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న అశోక్ %--% ప్రణవి దంపతులకు భవిష్యత్తులో ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ ఆకాంక్షించారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు ఆధునికతకు ప్రాధాన్యతనిచ్చిన ఈ పెళ్లి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ్యులు...బి. జగదీశ్వరి పంచకర్ల రమేష్ బండారు సత్యనారాయణమూర్తి లలిత కుమారి పల్లా శ్రీనివాస్ గణబాబు నమ్మక జయ కృష? లోకం మాధవి విష? కుమార్ రాజు శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాస నాయుడు వేపాడ చిరంజీవి పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు

# పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి..

## రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి..

## రాష్ట్ర సిసిఎల్ఎ..కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు.



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జులై 31 :** రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్ లను ను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్, రాష్ట్ర స్థాయిలో పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే) లో ఎపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లాల కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేగా సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లా లలోనీ ఒకొక్క గ్రామం వారిగా డ్రోన్ రీ సర్వే వివరాలను, ప్రగతిని సమీక్షించారు. ఈ సందరరేగా లోకేష్ కుమార్ వీడియో కానారేన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. మిగిలి ఉన్న భూ రీ సర్వే నంబర్లకు సర్వే సిబ్బందికి పంపించి సర్వే పూర్తి చేసి, సర్వే చేసిన పట్టదారుల వివరాలు, పహాని లోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజులలో రిపోర్ట్ పంపించాలని కలెక్టర్లను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, వెంకటాపురం తహసిల్దార్ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలు ప్రజలకు సేవా కేంద్రాలు...

## ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా జులై 31 ( పల్లె వెలుగు** గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మంద్ర శివానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో నిర్మించిన సచివాలయము రైతు సేవ కేంద్రం, ఆరోగ్య కేంద్రం నూతన భవనాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జి మాంద్ర శివాందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా మాంద్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ సచివాలయం ప్రజల అవసరాలను తీర్చే కార్యాలయాలుగా మార్చారన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఖాతాలోనే నేరుగా ప్రభుత్వం నగదు జమ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే దగ్గర్లో ఉన్న సచివాలయంలో నమోదు చేసుకుంటే సరిపోతుంది అని చెప్పారు. ఏ ధ్రువ పత్రం కావాలన్నా సచివాలయంలో నమోదు చేసుకుంటే నిర్దిష్ట గడువులోగా సచివాలయంలోనే పొందవచ్చు అని చెప్పారు. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థలతో ప్రభుత్వ సేవలో ప్రజల ముంగిటకే వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నల్లబోతుల రాముడు, శివరామిరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, పోతులపాడు మాజీ గ్రామ సర్పంచ్ రవికాంత్, లక్ష్మణ గౌడ్, పిక్కిరి శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, జూపాడుబంగ్లా మాజీ సర్పంచ్ మద్దూరు సుధాకర్, రవికుమార్ యాదవ్, ఈదుల నారాయణరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మండల అధికారులు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎంపీడీవో డి. గోపికృష?, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రబాబు, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ఎంఈఓ చిన్న మద్దిలేటి, వెటర్నరీ ఏ డి ఏ రామాంజనేయ నాయక్, ఏపీఎం అంబమ్మ, ఏపీఓ రేష్మ, అంగన్వాడి సూపర్వైజర్స్, టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డెంటల్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూలై 31 :** ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి యువ డాక్టర్ లు ప్రయత్నాలు చేయడం సంతోషకరం అని మనం పుట్టిన చోట మన ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందేలా మీరు వైద్య సేవలు అందించాలని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సర్వేయర్ల పరీక్షల్లో తప్పులు - తడాఖా

## బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న



**ములుగు జిల్లా బ్యూరో ( జులై 31) పల్లె వెలుగు :** భూ సమస్యల పరిష్కారాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షల విషయంలో మాత్రం ఘోరంగా విఫలమైందని బిఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న తీవ్ర విమర్శలు గుప్పించారు. భూభారతి సదస్సు తరువాత మే 26 నుండి జూలై 26 వరకు పదివేల మందికి శిక్షణ ఇచ్చి, జూలై 27-29 మధ్య థియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించినా%ో%ా% ఫైనల్ ప్లాటింగ్ పేపర్లో శిక్షణలో లేని ప్రశ్నలు, ప్రింటింగ్ పొరపాట్లు, నంబర్ల తేడాలు చోటు చేసుకోవడం అభ్యర్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేసిందని భూక్య జంపన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం ఇంత పెద్ద పరీక్ష నిర్వహించేందుకు సిద్ధంగా లేకపోయినా, అభ్యర్థులపై ప్రయోగం చేసినట్టుగా ఉంది" అని భూక్య జంపన్న మండిపడ్డారు. మరాఠీ-ఇంగ్లీష్ నంబర్ల తేడాలు, ఆఫ్సెట్ స్కేల్ మించిపోయిన డేటా, టిప్పన్ చాల్తా లోపాలు %--% ఇవన్నీ పరీక్ష పేపర్లో ఉండడం ప్రభుత్వ నిర్వాహక వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అభ్యర్థులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సీసీఎల్ఏ అధికారులు కలసి, తప్పు ప్రశ్నలకు మార్కులు కలపడం లేదా పరీక్షను మరోసారి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గిరిజన సాంస్కృతిక వైభవానికి ప్రతీక తీజ్ పండుగ.

## మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్.



**కేసముద్రం, జులై 31( పల్లె వెలుగు:** గిరిజనుల సంస్కృతిక వైభవానికి ప్రతీకగా తీజ్ పండుగ నిలుస్తుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన మహిళలు ఆనందంగా ప్రకృతి పండగగా జరుపుకునే తీజ్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. తీజ్ పండగ సందరరేగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ, మహిళలు నృత్యాలతో ఆడి పాడారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, సబ్ స్టేషన్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాము నాయక్, మండల యువ నాయకులు పవన్ కళ్యాణ్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, పోలెపాక నాగరాజు, ముదిగిరి సాంబయ్య, బాలు నాయక్, భీల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమానికి అడ్డాగా మారిన ఆళ్లగడ్డ : మెట్ల



**శిరివెళ్ల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి సారధ్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం అడ్డాగా మారిందని నంద్యాల జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే శాశ్వత అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపరిచిన ఘనత ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారికే దక్కుతుందని మెట్ల భాస్కర్ అన్నారు. పార్టీలకు వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం భూమా కుటుంబానికె దక్కుతుందని అన్నారు. రుద్రవరం మండలం ఎర్రగుడి దిన్నె రుద్రవరం రస్తా మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణ ములో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత రెడ్డి గారి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనగా తాను హాజరైనట్టు మెట్ల భాస్కర్ తెలియజేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే.**
**మానవతా దృక్పథంతో పనిచేయాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 31:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వైద్యాధికాలకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాయిడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు.

గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు.రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార



ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర? కుమారి, ఏటూరునాగారం డి సి హెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# డెంటల్ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**ముఖ్య అతిథి బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి.**





**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 31 :** ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి . వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి యువ డాక్టర్ లు ప్రయత్నాలు చేయడం సంతోషకరం... మనం పుట్టిన చోట మన ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందించే లాగా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, వేల్పుల సత్యం, గండి కుమార్, గరిగే రఘు, బైకాని సాగర్, ఉయ్యాల భద్రయ్య, మాదం సాగర్, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.



**కేసముద్రం, జులై 31 పల్లె వెలుగు :** గురువారం కేసముద్రం మండలంలో పర్యటించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తాళ్లపూసపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి కావాలని, నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం, కేసముద్రం స్టేషన్ లలో పలు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అర్హులందరికీ పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని, పార్టీలకతీతంగా ప్రజాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు, నాయకులకు సూచించారు. ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షులు నరేటి కొమురయ్య, సామ సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, రేచర్ల రాములు, నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్,ప్రవేశం కొరకు దరఖాస్తులు

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 31:** ములుగు జిల్లాలోని యస్.సి బాలబాలికల నుండి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగ%శీ%పేట లో 1వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి అని జిల్లా అధికారి శ్రీ.బి. లక్ష్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 సంవత్సరానికి గాను ఎంపిక అయ్యే విద్యార్థులు సంఖ్య (01). ధరఖాస్తులు సంబంధిత షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, ములుగులో తేది: 01.08.2025 నుండి (పని వేళలయందు ఉ.10.30 నుండి సా.5.00 గం.ల వరకు) పొందగలరు. పూర్తి చేసిన దరఖాస్తులు చివరి తేది: 08.08.2025 సాయంత్రం 05.00 గం. ల వరకు సంబంధిత జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి



కార్యాలయములో సమర్పించ వలెను. 11.08.2025 లాటరి డ్రా ఉంటుందని ఒక ప్రకటనలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అది . కా రి తె లి వి నా ర ం . దరఖాస్తు చేసుకోవడానికి కావల్సిన ధృవీకరణ పత్రాలు :1.విద్యార్థిని/విద్యార్థులు తేది:31.06.2018 నుండి 31.05.2019 సంవత్సరముల మధ్య జన్మించియుండవలెను. (పుట్టిన తేది ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పోరేషన్ లేదా తహసిల్దార్ (మీ సేవా) ద్వారా పొందినవి జతపరచాలి) 2. కుల ధృవీకరణ పత్రము (మీ సేవా నుండి తీసుకున్నది మాత్రమే) విద్యార్థిని / విద్యార్థులది. 3. ఆదాయ ధృవీకరణ పత్రము (మీ సేవా మండి తీసుకున్నది మాత్రమే). తల్లిదండ్రులది. (ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1,50,000/- రూ' లు, పట్టణ ప్రాంతం వారికి 2,00,000/- రూ" లు మించకుండా ఉండవలెను.) 4. నివాస ధృవీకరణ పత్రము (మీ సేవా నుండి తీసుకున్నది మాత్రమే). విద్యార్థిని / విద్యార్థులది 5. రేషన్ కార్డు. 6. ఆధార్ కార్డ్. (విద్యార్థిని / విద్యార్థులు %డ% తల్లిదండ్రులు) 7. ప్రస్తుత పాస్ పోర్ట్ ఫోటో. (దరఖాస్తులు పై అంటించాలి) విద్యార్థిని / విద్యార్థులది 8.తలితండ్రులమొబైలనెంబర్లు కూడా రాయాలి.

# పదవి విరమణ పొందిన ఆర్ఎస్ఐ కి ఘనంగా వీడ్కోలు







**పదవి విరమణ పొందిన ఆర్ఎస్ఐ సంపత్ రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 31 :** పోలీస్ డిపార్ట్మెంట్లో తమ సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావు జిల్లా కేంద్రంలోని పోలీస్ కానారేన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారులి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్ మాట్లాడుతూలి ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావు పోలీస్ డిపార్మెంట్లో సుదీరంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు" అని జిల్లా ఎస్పీ కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ లు స్వామి, తిరుపతి, వెంకటనారాయణ, పదవి విరమణ పొందిన సంపత్ రావు కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు

# నిద్రిస్తున్న బాలుడి మెడపై కత్తితో దాడి.

**బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్.**





**కేసముద్రం, జులై 31( పల్లె వెలుగు :** నిద్రిస్తున్న బాలుడిపై కత్తితో దాడి జరిగిన సంఘటన గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పందుల ఉపేందర్ శిరీష దంపతులు తమ ఇద్దరు కుమారులు, ఉపేందర్ తల్లితో కలిసి తమ ఇంటిలో నిద్రిస్తుండగా సుమారు మూడు గంటల ప్రాంతంలో ఉపేందర్ పెద్ద కుమారుడు పందుల మనీష్ కుమార్(6) పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేయగా మెడపై కాట్లు పడ్డాయని, మనీష్ కుమార్ కేకలు వేయడంతో దాడికి పాల్పడిన వ్యక్తులు పారిపోయారని, కత్తిగాట్లతో రక్తస్రావం అవుతున్న మనీష్ ను గ్రామంలోని ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అనంతరం మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి అత్యవసర చికిత్స నిమిత్తం పంపించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పరామర్శించి దాడి జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చిన్నపిల్ల వాడిపై దాడి చేయడంతో గ్రామంలో తిరుగుతున్న గుర్తుతెలియని వ్యక్తుల గురించి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రాథమికంగా విచారణ చేపట్టారు.

# డిసిసి బ్యాంక్ లో కొత్త డిపాజిట్, రుణపథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

**డిసిసిబి కేసముద్రం బ్యాంక్ మేనేజర్ చైతన్య.**

**కేసముద్రం, జులై 31 పల్లె వెలుగు** గ్రామీణ అభివృద్ధికి కృషి చేస్తున్న వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో ఆకర్షణీయమైన డిపాజిట్, రుణ పథకాలను ప్రవేశపెట్టినట్లు కేసముద్రం డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ చైతన్య తెలిపారు. గురువారం కేసముద్రంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరం - 2025 ను పురస్కరించుకుని 8.4 శాతం అధిక వడ్డీని అందిస్తున్నామని తెలిపారు. ఈ వడ్డీ ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే అధికంగా ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే తమ బ్యాంకు కార్యాలయాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం క్రింది ఫ్లోర్ లోకి మార్చబోతున్నట్లు తెలిపారు. బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని "బాలవికాస నెలవారి పొదుపు పథకం"ని ప్రారంభించినట్లు తెలిపారు. నెలవారీగా చిన్న మొత్తాలు పొదుపు చేస్తూ, భవిష్యత్తులో పిల్లలకు అవసరమయ్యే ధనాన్ని సిద్ధం చేసుకునేలా ఈ పథకం రూపొందించారని ఆమె తెలిపారు. ఏడాదిలోపు పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ పథకంలో 1 సంవత్సరం నుంచి 10 సంవత్సరాల వరకు పొదుపు కాలం ఎంచుకునే వీలుందని, ఇందులో 7.50 శాతం వార్షిక వడ్డీ లభిస్తుందని, ఆభరణాలపై బంగారం విలువ మీద 90 శాతం వరకూ రుణం మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. గృహ నిర్మాణం, కొనుగోలు, మరమ్మతుల కోసం రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ భూమిని తాకట్టు పెట్టుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్య కోసం రుణాలను అందించే ఎకైక బ్యాంకు తమదేనన్నారు. గూగుల్ పే, ఫోన్ పే, మొబైల్ బ్యాంకింగ్, లాకర్ సౌకర్యం కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులు ఇలా ప్రతి వర్గానికీ ఉపయోగపడేలా ఈ పథకాలను



రూపొందించినట్లు తెలిపారు. సహకార రంగం గ్రామీణ జీవితానికి దిక్సూచిగా ఈ పథకాలు ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు తోడ్పడతాయని, గ్రామీణ ప్రజలు వీటిని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని ఆమె పిలుపునిచ్చారు.

# రామాయణంలో మంథర ప్రముఖ పాత్ర ధారి.

**మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు (ప్రతినిధి)** రాముడిని 14 ఏళ్ళు మాత్రమే వనవాసానికి మంథరతో పోలుస్తారు. శ్రీరాముడి పట్టాభిషేకాన్ని ఆపి, వన వాసానికిపంపిరామాయణంలో ముఖ్యమైన ఘట్టానికి కారణమైన వ్యక్తి మంథర. ఎక్కడ పుట్టిందో, ఎక్కడ పెరిగిందో ఎవరికీ తెలియదు.. కానీ కైకేయి పుట్టింటి నుంచి ఆమెతో పాటు దాసిగా అయోధ్యలో దశరథుడి ఇంట అడుగు పెట్టింది. నిజానికి రామాయణంలో మంథర ఒక చిన్న పాత్ర. కానీ రామాయణ కావ్యాన్ని మలుపు తిప్పిన పాత్రగా మిక్కిలి ప్రసిద్ధి పొందింది. నిజానికి రాముడికి పట్టాభిషేకం జరిగితే రామాయణం ఎంతో కాలం సాగేది కాదు! కావచ్చు. అలా జరగకుండా చేయటానికి ఈశ్వర సంకల్పంగా వచ్చిన పాత్ర మంథర. మంథర గురించిన పూర్తి వివరాలు వాల్మీకి మహర్షి చెప్పలేదు. అయితే మహాభారతంలో మంథర గత జన్మ తాలుక కొంత సమాచారం దొరుకు తుంది. మంథర దుందుభి అనే గంధర్వకన్య. రావణుడి చేత బాధింప బడిన అనేక మందిలో దుందుభి ఒకరు. దుందుభి బ్రహ్మని ప్రార్థించింది. దీంతో బ్రహ్మ దుందుభికి వరం ఇచ్చాడు. వచ్చే జన్మలో నీమాటల కారణంగా రావణుడు రాముడి చేత మరణం పొందే అవకాశం ఉంది. ఇది మంథర గత జన్మ ఇంతకు మించి ఆమె గురించి పెద్దగా ఎక్కడా ప్రస్తావన లేదు. మంథర కైకేయి పుట్టిన సమయం నుండి దాసిగా ఉంది అని రామాయణంలో చెప్పడం జరిగింది. అందుకే కైకేయి వివాహం జరిగిన తర్వాత కూడా మంథర కైకేయితో దాసిగా దశరథుడి ఇంటికి వచ్చింది. శ్రీరాముడికి పట్టాభిషేకం జరుగుతుంది అని తెలుసుకున్న మంథర స్వాభావికమైన అసూయతో, తన యజమానురాలు కైకేయి పై ఉన్న అభిమానంతో కైకేయి మనసులో లేని ఆలోచన చొప్పించి రాముడి పట్టాభిషేకం జరగకుండా చేసింది. శ్రీరాముడిని అడవుల పాలు చేసి చివరకి రావణుని వధకు పరోక్షంగా కారణం అయింది. కైకతో మిక్కిలి చనువుగా మెలుగుతూ, కైకకు అవసరం వచ్చినప్పుడు సలహాలనిస్తూ, తన మాటను నెగ్గించుకునే స్థాయికి ఎదిగింది. రామునికి పద్నాలుగు ఏళ్లపాటు అరణ్యవాసానికి పంపడం మంథర మనోవాంఛితం ఏమీ కాదు. తలచుకుంటే ఇంకా ఎక్కువ కాలమే రాముడు అడవుల్లో ఉండేలా చేయ గలదు. కానీ, అరణ్యవాసం పద్నాలుగేళ్ల పాటే ఉండేలా చూడమని కైకకు ఎందుకని సలహా ఇచ్చిందంటే. త్రేతా యుగంలో ఆస్తికి హక్కుకాలం పద్నాలుగు సంవత్సరాలు. ద్వాపరయుగంలో పదమూడు సంవత్సరాలు, కలియుగంలో పది సంవత్సరాలూ అని చెబుతారు. అంటే నియమిత కాలం పాటు అస్తి లేదా అధికారానికి ఎవరైనా దూరం అయితే, ఇక దాని మీద శాశ్వతంగా హక్కును కోల్పోతారన్నమాట. బహుశ ఈకారణం చేతనే మంథర కైకచేత అలా చెప్పించి ఉండవచ్చు. ఇలా మంథర శ్రీరామ వనవాసానికి ప్రథమ సోపానాలను నిర్మించి, రామావతార ప్రాశస్త్యానికి చేదోడు వాదోడైంది.

## పీ4 కార్యక్రమంలో మార్గదర్శులు స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి

**అన్నా కేంటీన్ల నిర్వహణ సక్రమంగా జరగాలి**
**ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి**
**జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్**
**ఏలూరు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జేసీ పి . ధాత్రిరెడ్డి**



ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై , 31 : పల్లె వెలుగు పీ4 కార్యక్రమంలో మార్గదర్శులు స్వచ్ఛందంగా భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి పీ4 కార్యక్రమం, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, బహిరంగ ప్రదేశాలలో మహిళలకు రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కానారేన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, ఇతర జిల్లా అధికారులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా వారికి వారే స్వచ్ఛందంగా పీ4 కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా పనిచేయాలన్నారు. అన్నా కేంటీన్ల ను నిర్దేశించిన సమయంలో తెరిచి నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు, అన్నా క్యాంటీన్ల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలూ, పట్టణాలలో సంపూర? పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నా కేంటీన్ల నిర్వహణలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూస్తున్నామన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, సిపిఓ వాసుదేవరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, వ్యవసాయ శాఖ జెడి హబీబ్ భాషా, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, డిపిఓ కె. అనురాధ, డిఎంహెచ్ఓ డా. పి . జె. అమృతం, ప్రభృతులు పాల్గొన్నారు.

## 11వ జిల్లా అథ్లెటిక్ పోటీలలో 20 పథకాలు సాధించిన కేసముద్రం విద్యార్థులు.



కేసముద్రం, జులై 31 పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ ఉన్నత రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు ఈనెల 30న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ జిల్లా అథ్లెటిక్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి 20 పథకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ హర్షిత తెలిపారు. ఐదు బంగారు పతకాలు, ఆరు వెండి పథకాలు, తొమ్మిది కాంస్య పథకాలతో మొత్తం 20 పథకాల సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను, పథకాలు సాధించేలా కృషిచేసిన పిఈటి విజయనిర్మలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## గ్యాస్ సిలెండరు గురించి కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలు.




మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు (ప్రతినిధి) వంట గ్యాస్ సిలెండరు గురించి వినియోగదారులు తెలుసుకోవాల్సిన విషయాలు. నిత్యం వాడే గ్యాస్ సింలెండరుకు గడువు తేది ఉంటుందనే విషయం చాలా మందికి తెలియదు. ఇది ఆంగ్ల అక్షరం అంకెలతో ముద్రితమై ఉంటుంది. ఏ అంటే మార్చి నెల, బి అంటే జూన్ నెల, సి అంటే సెప్టెంబరు, డి అంటే డిసెంబరు నెల వరకు అని ఆంగ్ల అక్షరాలు సూచిస్తాయి. ఈ ఆంగ్ల అక్షరంతోపాటు పక్కనే అంకె ఉంటుంది. ఇది సంవత్సరాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు సిలెండరుపై ఏ. 05 అంటే సిలెండరు కాలపరిమితి మార్చి 2025తో ముగుస్తుందని అర్థం. కాలపరిమితి మించిన వాటిని వినియోగించి నట్లయితే గ్యాస్ లీక్ కావడం, పేలడం వంటి ప్రమాదానికి ఆస్కారం ఉంటుంది.

## పీ4 లో మార్గదర్శకులుగా స్వచ్ఛందంగా రిజిస్టర్ అయ్యేలా సంపన్న వర్గాలకు అవగాహనపర్చాలి.

**అన్నా కేంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి.**
**పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.**
**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



భీమవరం: చీఫ్ బ్యూరో జులై 31 పల్లె వెలుగు దిగువ పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమ ఆశయాన్ని సంపన్న వర్గాలకు అవగాహన కల్పించి మార్గదర్శకులుగా స్వచ్ఛందంగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుండి పీ4 కార్యక్రమం, అన్నా క్యాంటీన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాలు అమలపై ప్రజల సంతృప్తి స్థాయి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కానారేన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములయ్యే మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా

వారికి వారే స్వచ్ఛందంగా పాల్గొనేలా చూడాలన్నారు. అన్నా కేంటీన్లను నిర్దేశించిన సమయంలో తెరిచి నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాలూ, పట్టణాలలో పారిశుద్ధ్య పరిస్థితులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారులకు కూడా అందేలా ఆయా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కానారేన్స్లో సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, డ్వామా పీ డి డా. కెసిహెచ్ అప్పారావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు

## శ్రీచక్ర ఆకారంలో నిర్మించిన ఆలయం ఎక్కడుందో తెలుసా?



మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు (ప్రతినిధి) శ్రీచక్ర ఆకారంలో ఆలయం ఎక్కడుందో తెలుసా.....! ఈ భూమిపై శ్రీచక్ర ఆకారంలో ఏకైక ఆలయం ఇది. అది ఇప్పటి భారతదేశంలో లేదు. ఇది సెంట్రల్ జావాలోని దట్టమైన అడవి మద్యలో ఉంది. దీనిని యునెస్కో నిర్వహిస్తోంది. అదుతేమైన ఈ ఆలయాన్ని 9వ శతాబ్ధంలో శైలేంద్రరాజు నిర్మించినట్లు సమాచారం. అత్యంత అదుతేమైన ఆలయమిది.

## యుగాల కాలచక్రం

మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు (ప్రతినిధి) వేదాల ప్రకారం కాలచక్రం సత్యయుగంతో ప్రారంభం అవుతుంది. హిందూ చాంద్రమాన క్యాలెండరు ప్రకారం చైత్ర అమావాస్య రోజున సత్యయుగం ప్రారంభమైందని వేదవేత్తలు పేర్కొనటం గమనార్హం. కాలచక్రం ప్రారంభమైన తర్వాత నాలుగు యుగాలలో సత్య లేదా కృతయుగం, ద్వాపరయుగం, ఇప్పటికే ముగిసిపోయాయి. ప్రస్తుతం మనం ఉన్నది కలియుగం. ఈ యుగం ప్రారంభమై ఇప్పటికే 5000 ఏళ్ళు పూర్తి అయింది. యుగం మారుతున్నకొద్దీ మానవుల ఆయుఃప్రమాణం కూడా క్షీణించి పోతుంది. సృష్టి, వినాశనం రెండూ శాశ్వత పునరావృత్త ప్రక్రియ.

## భూమిపై అతిపెద్ద మరియు లోతైన సహజ గరాటును జియాట్సాయ్ టియాంకాన్ అంటారు. -ఇది పెన్జీలోని చైనా మధ్యలో ఉంది.



మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు ) భూమిపై అతిపెద్ద మరియు లోతైన సహజ గరాటును జియాట్సాయ్ టియాంకాన్ అంటారు.ఇది పెన్జీలోని చైనా మధ్యలో ఉంది. ఈఅదుతే మైన గరాటు పూర్తిగా సహజమైనది మరియు 662 మీటర్ల లోతు మరియు 537 మీటర్ల వెడల్పుతో కొలుస్తుంది. కానీ చాలా ఆకట్టుకునే విషయం ఏమిటంటే అది కలిగి ఉన్న జీవిత వైవిధ్యం. జియాట్సాయ్ టియాంకాన్ పై నీటి ప్రభావంతో భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు ఆశ్చర్య పోతున్నారు. గుహ పైభాగంలో ఒక గరాటు ఏర్పడింది, ఇక్కడ 8.5 కిలోమీటర్ల భూగరే నది అందమైన జలపాతంలోకి వస్తుంది. దాని భారీ పరిమాణానికి ధన్యవాదాలు ఇది ప్రపంచంలోని లోతైన కార్స్ట్ గరాటు. ఇది సుమారు 1,300 జాతుల మొక్కలు మరియు అడవి జంతువులకు నిలయం. భూగరేఅడవిలో అత్యంత ఆసక్తికరమైన నివాసులలో పొగమంచు పాంథర్ ఉంది, ఇది పురాతన కాలం నుండి స్థానికులకు తెలుసు.భూమిపై ఈఅదుతే మైన గరాటు పూర్తిగా సహజమైనది మరియు 662 మీటర్ల లోతు మరియు 537 మీటర్ల వెడల్పుతో కొలుస్తుంది. కానీ చాలా ఆకట్టుకునే విషయం ఏమిటంటే అది కలిగి ఉన్న జీవిత వైవిధ్యం.జియాట్సాయ్ టియాంకాన్ పై నీటి ప్రభావంతో భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు ఆశ్చర్య పోతున్నారు. గుహ పైభాగంలో ఒక గరాటు ఏర్పడింది, ఇక్కడ 8.5 కిలోమీటర్ల భూగరేనది అందమైన జలపాతంలోకి వస్తుంది. దాని భారీ పరిమాణానికి ధన్యవాదాలు ఇది ప్రపంచం లోని లోతైన కార్స్ట్ గరాటు. ఇది సుమారు 1,300 జాతుల మొక్కలు మరియు అడవి జంతువులకు నిలయం. భూగరే అడవిలో అత్యంత ఆసక్తికరమైన నివాసులలో పొగమంచు పాంథర్ ఉంది, ఇది పురాతన కాలం నుండి స్థానికులకు తెలుసు.

## మేము రాక్ యొక్క ఉదాసీనతను తక్కువ అంచనా వేస్తాం.



మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు మేము సురక్షితమైన ప్రపంచం నుండి ప్రయాణిస్తాం మరియు లోతైన లోయ హ్యాండ్ రెయిల్స్తో కూడిన ఉద్యాన వనం అని అనుకుంటున్నాం, అది కాదు. ఇది మీరు జీవించినా లేదా చనిపోయినా పట్టించుకోని ప్రదేశం. మొదటి కిల్లర్ వానిటీ, ఒక వ్యక్తి వారు అక్కడ ఉన్నారని నిరూపించడానికి ఒక చిత్రం అవసరం. కాబట్టి వారు తమను తాము మంచి దృశ్యం కోసం వెనక్కి తగ్గుతారు మరియు ఖాళీ గాలిని మాత్రమే కనుగొంటారు. రెండవ, మరింత సాధారణ కిల్లర్ సూర్యుడు. ఒక వ్యక్తి బేసిన్లోకి నడుస్తాడు, అక్కడ గాలి ఉడికించాలి, ఎడారి కొలిమి కోసం ఒక చిన్న బాటిల్ నీటినిమోస్తుంది. అతను సూర్యుడి కంటే బలంగా ఉన్నాడని అతను భావిస్తాడు. సూర్యుడు ఎప్పుడూ గెలుస్తాడు. అప్పుడు నది, చల్లగా మరియు వేగంగా ఉంది, మిగిలినవి పడుతుంది లోయను చంపదు, అది పొరపాటు కోసం వేచి ఉంది.

## రుణానుబంధ రూపేణ పశు పత్ని సుతాలయా అంటారు.

మంత్రాలయం జూలై 31 ( పల్లె వెలుగు నీటి ఎళీలీణం నేల ఎళీలీణం, అని ఇంకో లెక్క ఏదైనా ఇక్కడే ఎప్పుడూ ఒకే రకంగా ఉండడం ఎవరికీ జరిగేది కాదు. సముద్రంలో ఉప్పు కొండ మీది ఉసిరిక ఒక చోట కలుస్తున్నాయి. ఎవరెవరితోనో పరిచయాలు అనుబందాలు అవుతున్నాయి. కొందరు ఎప్పుడూ పక్కనే ఉన్నా , బద్ధశత్రువులౌతూ ఉన్నారు. వీటికన్నిటికీ కారణం వెనకటి జన్మల వాసన అంటారు. మరే సమాధానం దొరకదు కూడా. కదియున్ కాష'ము నదిలో మరికొంత సేపటికి పాయను ఇది లోక సహజం. బాకీ ఉన్నంత కాలమే ఒకరితో ఒకరికి అనుబంధం. కొందరు చిరకాలం కలిసి ఉంటారు. కొందరు మధ్యలోనే దూరమై వెళ్లి పోతారు. ఎవరూ ఉండే వారు కాదు.ముందో వెనకో నిష్క్రమించే వాళ్ళే. దేహీ నిత్యం అవధ్యోయం అన్నట్టు మళ్ళీ వెనకటి ఎళీలీణం తీర్చుకోడానికి తగిన ఉపాధి (శరీరం) ధరించి రావడం. ఇదొక చక్రభ్రమణం. మళ్ళీ ఎక్కడ కర్తవ్యం ఉందో అక్కడ జన్మ. కర్మబంధం అంటే మనిషిగా ఒకచోట ఒక కుటుంబంలో పుట్టినప్పుడు ఏర్పడే బాధ్యతలు. ఒక ఉద్యోగిగా , కుటుంబంలో వ్యక్తిగా తాను ఏమేమి చేయవలె అని లోకం ఆశిస్తుందో ఆపనులు కపటం లేకుండా, బాధ్యతగా చేయడం కృష?డు రాయబారం తానుగా కోరి చేశాడు. బంధువులలో బంధువులకు వైషమ్యాలు ఏర్పడినపుడు దక్షత గలవాడు అవసరమైతే చేయిచేసు కొనియైనా వారించాలి అని శాస్త్రం. కృష?డు అంటాడు నేనంటే అక్కడి వాళ్ళకు అభిమానం ఉంది. చెప్పి చూస్తాను.వింటే బాగుపడ్తారు. లేకపోతే వాళ్ల లోభమే అగ్ని లాగా దరికొని చస్తారు అంటాడు ముందే. విదురుడి ఇంట ఆతిథ్యం స్వీకరిస్తాను అని అందరి ముందు ప్రకటించి (మీ ఎల్లర అన్నంబులు అశుచులు విదరాన్నంబొక్కటి భోక్తవ్యంబని నిశ్చయించితి అని) వెళ్లాడు. అక్కడ విదురుడు వాళ్ళు నీమాట వినగూడదు అని నిశ్చయం చేసుకొని ఉన్నారు. పోవడం తగదు అని నాఅభిప్రాయం అని చెప్పాడు మూటగట్టు కొన్నాడు. కర్మబంధం ఇలాంటిది.

## ఒక వ్యక్తి ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకుంటాడు?



మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు ఒక వ్యక్తి ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకుంటాడు. సూర్యుడిపై కీలకపదాలు ప్రపంచాన్ని అర్థం చేసుకునే మేషం యొక్క మార్గం చురుకుగా ఉంది. వృషభం ప్రపంచాన్ని అర్థం చేసుకునే మార్గం ఆచరణాత్మకమైనది. ప్రపంచాన్ని అర్థం చేసుకునే జెమిని మార్గం మేధావి. ప్రపంచాన్ని అర్థం చేసుకునే క్యాన్సర్ యొక్క మార్గం భావోద్వేగ. ప్రపంచాన్ని అర్థం చేసుకునే లియో యొక్క మార్గం సృజనాత్మకమైనది. కన్య యొక్క ప్రపంచాన్ని అర్థం చేసుకునే మార్గం శాస్త్రీయ మరియు ఆచరణాత్మకమైనది. ప్రపంచాన్ని అర్థం చేసుకునే తుల మార్గం సామాజిక. స్కార్పియో ప్రపంచాన్ని అర్థం చేసుకునే విధానం చాలా క్లిష్టమైనది. ప్రపంచాన్ని అర్థం చేసుకునే ధనుస్సు యొక్క మార్గం సైద్ధాంతిక. మకరం ప్రపంచాన్ని అర్థం చేసుకునే మార్గం... తార్కికం దైహికమైనది. కుంభం ప్రపంచాన్ని అర్థం చేసుకునే మార్గం విరుద్ధమైనది. ప్రపంచాన్ని అర్థం చేసుకునే మీనం యొక్క మార్గం ఆధ్యాత్మికం. సూర్యుని రహస్యం యొక్క సారాంశం. మేషం:రహస్యం యొక్క సారాంశం అనేది దేవుని యొక్క మెరిసే స్పార్క్ యొక్క రూపాన్ని, అన్ని ప్రారంభాలు మరియు ముగింపు యొక్క ప్రారంభం, వీటికి త్వరగా లేదా తరువాత ప్రపంచం మొత్తం దాని అభివృద్ధికి వస్తుంది.వృషభం: రహస్యం యొక్క సారాం శం దాని స్వంత శరీరం యొక్క విశ్వం యొక్క ప్రతి కణం ద్వారా సంపాదించడం,శక్తి సంభా వ్యత యొక్క సంరక్షణ మరియు చేరడం. జెమిని రహస్యం యొక్క సారాంశం సాపేక్ష స్థాపన

## ఉప్పునీటి మోసలి బలమైనది



మంత్రాలయం జూలై 31 పల్లె వెలుగు ఒక వ్యక్తి తలని చూర?ం చేయడానికి ఉప్పునీటి మొసలి కాటు ద్వారా తగినంత బలం ఉంటుంది. మానవ పుర్రె యొక్క ఎముకలను చూర?ం చేయడానికి ఇది 2800 న్యూటన్ల శక్తినితీసుకుంటుంది. ఇంతలో, 15 అడుగుల పొడవైన ఉప్పునీటి మొసలి 16,414 న్యూటన్ల శక్తితో కొరుకుతుందని కనుగొన బడింది. ఉప్పునీటి మొసలి యొక్క దవడలలో మూసివేస్తే ఏమానవుడైనా వారి పుర్రెలు పూర్తిగా ముక్కలైపోతాయి. సాధారణంగా, ఉప్పునీటి మొసళ్ళు మరియు ఇతర పెద్ద మొసళ్ళు నిర్వహించబడిన మరియు ప్రాణాంతకమైన దాడి యొక్క ఫలితం, ఒక వ్యక్తిని పట్టుకుని, కిందకు లాగి వెంటనే మునిగిపోయేలా చేయవలసి ఉంటుంది, అణిచివేత కాటు తప్పించు కోవడాన్ని నివారిస్తుంది, కాని ఖచ్చితంగా బాధితుడిని పూర్తిగా చంపగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, ఉప్పునీటి మొసలి బాధితుడు కాదు.

## కాలచక్రం విశిష్టత

మంత్రాలయం జూలై 31 పల్లె వెలుగు (ప్రతినిధి) వేదాల ప్రకారం కాలచక్రం సత్యయుగంతో ప్రారంభం అవుతుంది. హిందూ చంద్రమాన క్యాలెండరు ప్రకారం చైత్ర అమావాస్య రోజున సత్యయుగం ప్రారంభమైందని వేదవేత్తలు పేర్కొంటారు. కాలచక్రం ప్రారంభమైన తర్వాత నాలుగు యుగాలలో సత్య లేదా కృతయుగం, ద్వాపరయుగం ఇప్పటికే ముగిసిపోయింది. ప్రస్తుతం మనం ఉన్నది కలియుగం. ఈ యుగం ప్రారంభమై ఇప్పటికే 5000 సంవత్సరాలు పూర్తి అయింది. యుగం మారుతున్న కొద్ది మానవుల సగటు ఆయుః ప్రమానం కూడా క్షీణించి పోతుంది. సృష్టి, వినాశనం రెండూ శాశ్వత పునరావృత్త ప్రక్రియ.

## సప్తముఖి రుద్రాక్ష విశిష్టత

మంత్రాలయం జూలై31 పల్లె వెలుగు (ప్రతినిధి) తరచుగా వచ్చే ఆర్థిక ఇబ్బందులు, అస్థిరత మరియు ప్రతికూల శక్తి మీ జీవితానికి ఆటంకం కలిగిస్తూ ఉన్నాయా? కాబట్టి మీకోసం పరిష్కారం సప్తముఖి నేపాలీ రుద్రాక్ష, ఇది లక్ష్మీదేవి అనుగ్రహంతో ఆశీర్వదించ బడింది మరియు మీ జీవితంలో సంపద, ఆరోగ్యం మరియు రక్షణను తెస్తుంది. 7 ముఖిరుద్రాక్ష ఎందుకు ధరించాలి? ఆర్థిక వృద్ధి మరియు స్థిరత్వం కోసం, ఒత్తిడి, భయం మరియు ప్రతికూల శక్తిని తొలగించ టానికి ఆత్మ విశ్వాసం మరియు సానుకూల ఆలోచనను పెంచడానికి ఆర్డర్ చేయడానికి ఈనెంబరుకు కాల్ చేయండి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com